ప్రజా సమస్యలను సత్వరం పరిష్కారించాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇక్కడ వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుండి 60 ఫిర్యాదులు అందాయి. అందులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి 10 వినతులు రాగా, ఆసరా ఫించన్లకు సంబంధించి 10, ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయానికి సంబంధించి 5 దరఖాస్తులు వచ్చాయి. మిగతా 35 వినతులు భూ సమస్యలు, ధరణి, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఇతర శాఖలకు సంబందించినవి ఉన్నాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగులో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించిన వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు.

1

నవతెలంగాణ

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట

మంగళవారం 07 మార్చి 2023

ప్రజావాణి అర్జీదారులకు న్యాయం చేసే విధంగా పనిచేయాలి



నవతెలంగాణ-కొండపాక

ప్రజావాణి అర్జీదారులకు న్యాయం చేసే విధంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలను విన్నవించుకో వడానికి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా అదనపు పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఎంతో నమ్మకంతో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వస్తున్నారని అంతే నమ్మకంగా అర్జీదారులకు న్యాయం చేసే విదంగా పని చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. భూ సంబంధిత, రెండు పడకగదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలిపి 88 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



40 వేల చెట్లను నాటడం అభినందనీయం

నవతెలంగాణ-ఝరాసంగం

దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ప్రాంతంలో 40 వేల చెట్లను నాటి వాటిని ఇప్పటివరకు సంరక్షించడం అభినందనియమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో వందరోజుల పాటు కొనసాగుతున్న దత్తగిరి మహారాజ్ శతజయంతి మహోత్సవాల్లో భాగంగా సోమవారం ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్ రావు,జెడ్పి చైర్ పర్సన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆశ్రమం తెలుగు రాష్ట్రాల ప్రజలకి కాకుండా పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా ఉపయోగపడే విధంగా ఆశ్రమ ప్రయోజనాలు ఉండాలన్నారు. అంతేకాకుండా ఆశ్రమంలో దాదాపు 100 మంది విద్యార్థులకు కులాలకు అతీతంగా వేదాలను నేర్పించడం అభినందనీయమన్నారు. ముందుగా వాన ప్రస్థాశ్రమ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అంతకు ముందు ఆశ్రమ పీఠాధిపతి వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలకు పూజలు నిర్వహించి రుద్ర సహిత హెూమంలో పాల్గొన్నారు. టీఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ పాటిల్, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ శివలక్ష్మి కృష్ణ, రైతు నాయకులు ఢిల్లీ వసంత్, నామ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించి అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం తలపెట్టిన ఛలో లేబర్ కమిషనర్ ధర్నాకు పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని పాశమైలారం, రామచంద్రాపురం తదితర ప్రాంతాల్లో కార్మికులకు కనీస వేతనాలు ఇతర కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నారు. ఐదేండ్లకొకసారి పెరగాల్సిన జీతాలు ఎనిమిదేండ్లు గడిచిన పెరగడం లేదన్నారు. మరోవైపు పెట్రోల్, గ్యాస్, డీజిల్ రోజువారి నిత్యవసర సరుకుల ధరలు పెద్ద ఎత్తున పెరిగాయన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేదన్నారు యజమానులు స్వేచ్ఛగా శ్రమదోపిడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చేశారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున వలస కార్మికులు పనిచేస్తున్నారని 12 గంటలు పనిచేసిన వారికి అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం హక్కులు అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాధర్, రామచందర్, వెంకట్రాంరెడ్డి, కెఆర్‌కె రాజు, వెంకట దాసు, తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

నవ తెలంగాణ-కంది

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ విజయ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సిములు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికా రులు పట్టించుకోవడంలేదని.. వెంటనే ప్రభుత్వ భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ 100 గజాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములను పెద్దలు కబ్జా చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే డెవలప్మెంట్ పేరుతో పేదల నుండి భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. పేదలకు ఇవ్వకుండా ఇండ్లున్నటువంటి వాళ్లకి ఇచ్చారని మిగిలినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సుజాత, శేఖర్, రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాస్, రాజు, అంజద్, పల్లవి, అమీనా, శ్రీకాంత్, లక్ష్మీ, లావణ్య, లక్ష్మయ్య, రాజయ్య, జూనిల్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మునిపల్లి

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ అన్నారు. సోమవారం మండలంలోని కంకోల్ లోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కింద మంజూరైన రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్ సర్పంచ్ విశ్వనాథం పాటిల్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష తదితరులు పాల్గొన్నారు.

పేరుగొప్ప.. ఊరు దిబ్బగా
బీబీనగర్ ఎయిమ్స్

- కేంద్రం కాలేజీ ఏర్పాటు చేసి నాలుగేండ్లు అయినా.. మౌలిక వసతులు కరువు
- గత 58ఏండ్లుగా తెలంగాణకు కేవలం 3 కాలేజీలే..
- తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ ఎనిమిదేండ్లలోనే 12 కాలేజీల ఏర్పాటు
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు





నవతెలంగాణ-సంగారెడ్డి

బీబీనగర్లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎయిమ్స్ మెడికల్ కాలేజ్.. పేరు గొప్ప గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉన్నదని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సోమవారం జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగా 8 సంవత్సరాలలో 12 మెడికల్ కాలేజీలు మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్‌కే దక్కిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి మెడికల్ కాలేజీలో గల గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి, ఈ-లైబ్రరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ముచ్చటిస్తూ కాలేజీలో ఇబ్బందుల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 58 ఏండ్లలో తెలంగాణకు కేవలం మూడు కాలేజీలే ఉండేవని.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 8 ఏండ్లలో 12 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ కాలేజీలలో మౌలిక సదుపాయాల కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కేవలం ఏడు నెలల్లోనే ఆసుపత్రి నిర్మాణం చేపట్టామన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం బీబీనగర్లో ఒక ఎయిమ్స్ మెడికల్ కాలేజ్ ఏర్పాటుచేసి 4 ఏండ్లవుతున్నా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడొ వద్దని సూచించారు. పీజీ కాలేజ్ కూడా తొందర్లో ఏర్పాటు చేస్తామన్నారు. మెడికల్ కాలేజ్ లైబ్రరీకి రెండు వారాల్లో బుక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మెడికల్ కాలేజ్ పూర్తయిన వెంటనే గ్రౌండ్ బ్యాడ్మింటన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. కాలేజీలో సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్ అడగగానే పరిష్కరి స్తున్నారని హరీష్ రావుకు విద్యార్థులు తెలిపారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణిని ప్రశంసించారు. ప్రభుత్వాసుపత్రిలో 83శాతం ప్రసవాలు జరుగుతు న్నాయని తెలంగాణలోనే సంగారెడ్డి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు గాను డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రి దేవిని ప్రశంసించారు. దీన్ని 90 శాతానికి తీసుకెళ్లాలని సూచించారు. జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్ ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మానిక్యం, కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మీ, వైస్ చైర్ పర్సన్ లతా విజయేందర్ రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వాణి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ఆరోగ్యరక్ష మెడికల్ క్యాంపును సోమవారం రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించారు. మొదటి విడతగా సిద్దిపేట జిల్లాలో ప్రారంభించి.. రెండో విడతగా ఇక్కడ ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ, సమయానికి బోజనం చేయక, నిద్ర లేక అనేక రకాల ఆరోగ్య సమస్యలకు గురి అవుతున్నారన్నారు. దీంతో వారి ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కింది స్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి అధికారి వరకు ప్రతీ ఒక్కరూ ఈ ఆరోగ్య రక్ష మెడికల్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ ఆరు నెలలకోసారి ఈ టెస్టులు చేసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బందికే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఈ అవకాశం ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ ఆరోగ్య రక్ష మెడికల్ క్యాంపులో భాగంగా 57 రకాల పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కంటి వెలుగులో భాగంగా పోలీస్ సిబ్బంది అందరూ కంటి పరీక్షలు చేసుకోవా లన్నారు. పోలీసుల సంక్షేమం కోసమని.. సిబ్బందికి సంబంధించి ముఖ్య కార్యక్రమాలు, పెళ్లిళ్ల లాంటివి నిర్వహించుకోవడానికి పోలీస్ కన్వెన్షన్ హాల్ మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి న ఈ ఆరోగ్య రక్ష కార్యక్రమం పోలీస్ శాఖకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సిబ్బందే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మధ్య కాలంలో హార్ట్ ఎటాక్ అనేది అన్ని వయస్సుల వారిలో సర్వసాధారణంగా మారిందన్నారు. కావున తక్షణం స్పందించి హార్ట్ ఎటాక్ నుంచి ఎలా తప్పించాలో అనే అంశాలపై (సి.పి.ఆర్) టెస్ట్ పై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించి, అత్యవసర సమయాల్లో హార్ట్ ఎటాక్ నుంచి ఎలా రక్షించాలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు పోలీస్ కన్వెన్షన్ హాల్ మంజూరు చేయడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారన్నారు. జెడ్పి చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ.శరత్, అదనపు ఎస్పీ టి.ఉష విశ్వనాథ్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రి, మెడికల్ సూపరిండెంట్ అనిల్ కుమార్, పోలీస్ మెడికల్ ఆఫీసర్ డా. జ్యోతి, మరియు మెడికల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం..

జీవో నంబర్ 58, 59 లబ్దిదారులకు ఇంటి స్థల రిజిస్ట్రేషన్ దస్తావేజుల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ శంకుస్థాపన, రేడియాలజీ ల్యాబ్, ఆస్ పోలీస్ అధికారుల మెడికల్ క్యాంప్, తారా డిగ్రీ కాలేజ్ అదనపు తరగతుల గదుల ప్రారంభోత్సవం, బీటి రోడ్ పనులు, నర్సింగ్ కళాశాల భవనానికి మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. కలెక్టరేట్‌కు పర్యావరణ పరిరక్షణ, గుడ్ అడ్మినిస్ట్రేషన్‌కు ఐఎస్‌వో 14001, ఐ.ఎస్.వో 9001 అవార్డులను కలెక్టర్ శరత్‌కు అందజేశారు. కలెక్టరేట్ ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఆడిటోరియంలో జీవో.నెం.59 లబ్దిదారులకు పట్టా సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును తీసుకుని వారికి పట్టాలు అందిస్తున్నామన్నారు. ధరణితో భూముల క్రయవిక్రయాలు సులభతరం అయ్యాయన్నారు. భూముల సమస్యలు లేకుండా ధరణి ద్వారా పరిష్కరించామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు మెరుగైన చికిత్సలు అందించేందుకు 50 పడకాల క్రిటికల్ కేర్ యూనిట్, రేడియాలజీ యూని ట్లను ఏర్పాటు చేసినట్టు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే నెల నుంచి న్యూట్రిషన్ కిట్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. సంగారెడ్డిలోని తారా కళాశాల అదనపు గదులను ప్రారంభించి విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పాత డీఆర్డీఏ కార్యాలయం ప్రాంగణంలో గ్రామ సమైఖ్య సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు.

నెల రోజుల్లో ఐటీ టవర్ నిర్మాణం పూర్తి చేయాలి



నవతెలంగాణ-కొండపాక

నెల రోజుల్లో ఐటీ టవర్ నిర్మాణం పూర్తి చేసి ఏప్రిల్ మొదటి వారంలోపు ఐటి టవర్ ప్రారంభోత్సవం ఎట్టి పరిస్థితుల్లో జరిగేలా పనులు చేపట్టాలని నిర్మాణ ఏజెన్సీలను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ ఆదేశించారు. రాష్ట ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ఆదేశానుసారం సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరెట్ సమీపంలో ఐటి టవర్, సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి శివారు నుండి దుద్దెడ వరకు రైల్వేలైన్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఐటి టవర్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. టీఎస్ఐఐసి జోనల్ మెనేజర్ మాధవి, ఏజెన్సీ రవికిరణ్ ఇంకా మిగిలి ఉన్న పనుల గుర్చి కలెక్టర్‌కి వివరించారు. చిన్న చిన్న పనులకు సైతం చాలా సమయం తిసుకుంటున్నారు పనుల్లో వేగం పేంచాలి అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది హై క్వాలిటీ భవనం కావున ఫైర్ పనుల గుర్చి చెకింగ్ కోసం ఫైర్ డిపార్ట్మెంట్ ఎస్ఓసి వెంకన్న తో ఫోన్ మాట్లాడి త్వరగా ఐడి టవర్ విసిట్ చేసి సంబంధిత పనులు పూర్తి చేయాలన్నారు. సివిల్ పనులు దాదాపు పూర్తి కావోచ్చాయని ఆర్ఎస్ కన్సల్టెన్సీ బాపినీడు కలెక్టర్‌కి తెలిపారు. అందరూ అధికారులు సమన్వయంతో ఏప్రిల్ మొదటి వారంలోపు అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం నికి సిద్దం చేయాలని ఆదేశించారు. అనంతరం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి శివారులో హెచ్ కెఆర్ రోడ్డు వద్ద రైల్వే లైన్ కలిసే చోట బ్రిడ్జి నిర్మాణ పనులకు రోడ్డు కు చేయాలిసిన చర్చలు గుర్చి హెచ్ కెఆర్ అధికారులు కలెక్టర్‌కి వివరించారు. రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జనార్దన్ బాబు, అర్బన్ తహసీల్దార్ విద్యాసాగర్ ఇతర అధికారులతో 11కిలోమీటర్ల మేర రైల్వే లైన్ వెంబడి కార్లో తిరిగారు. రైల్వేలైన్‌లో భూమిని కొల్పోయిన కొంతమంది రైతులు నష్ట పరిహారం, ఇతరత్రా డబ్బులు రాలేదని విషయాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైల్వే పనులు ఆపవద్దని అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తిసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల కోరిక మెరకు ఎక్కడ లేని విధంగా రైల్వే లైన్ వెంబడి ఇరువైపులా సర్వీస్ రోడ్డు సిసి లేదా తారు రోడ్డుతో నిర్మిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువు లోపు పనులు పూర్తి చేయాలని రైల్వే నిర్మాణ అధికారులకు, నిర్మాణ ఎజెన్సీలకు తెలియజేశారు. కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డిఓ విజేందర్ రెడ్డి, రైల్వే అధికారులు ఉన్నారు.

పది ఉత్తీర్ణతలో జిల్లా మొదటి మూడు స్థానాల్లో ఉండాలి

నవతెలంగాణ-మెదక్‌రూరల్

పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లా రాష్ట్రంలో మొదటి మూడో స్థానంలో ఉండేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా.. అధ్యాపకులకు, అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల్ విద్యాధికారులు, మండల ప్రత్యేకాధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులతో పదవ తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షలు, ఫైనల్ పరీక్షలపై విద్యార్థులను సన్నద్ధం చేయూతపై రెండు విడతలుగా ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులవ్వడంతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పదికి పది జి.పి ఏ సాధించేలా ఉపాధ్యాయులు ఈనెల రోజుల పాటుమరింత కష్టపడాలని అన్నారు. పిల్లల చదువు సామర్థ్యాన్ని బట్టి ఏ,బి.సి. మూడు గ్రూపులుగా ప్రత్యేక శిక్షణ ఇస్తూ సి గ్రూప్ లో ఉండే విదార్థులు ఏ గ్రూపుకు చేరుకునేలా నిరంతరం ప్రోత్సహిస్తూ సబ్జెక్టు నిష్ణాతులతో బోధించాలన్నారు. సి గ్రూప్ విద్యార్థులను దత్తత తీసుకొని తమ స్వంత పిల్లలవలె ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రతి రోజు ఉదయం 5 నుండి రాత్రి 10 వరకు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు.ఈనెల రోజులు టి.వి. ఆటలకు దూరంగా ఉండాలని, మిత్రులతో గ్రూప్ స్టడీ చేసేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రతీ విద్యార్థికి అభ్యాస దీపికా అందించామని, అది పరీక్షలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ నెల 18 నుండి జరిగే రెండవ ప్రీ-ఫైనల్, ఏప్రిల్ లో జరిగి ఫైనల్ పరీక్షలకు విద్యార్థులను చక్కటి తర్ఫీదుతో సన్నద్ధం చేయాలని, పరీక్ష ప్యాటన్ మారుతున్నదని, పరీక్షలో ప్రతి ప్రశ్నకు సమాధానం రాసే విధంగా మెళకువలు నేర్పాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారులు ప్రతి రోజు మండలంలో కనీసం రెండు పాఠశాలలను సందర్శించి చెక్ లిస్ట్ ప్రకారం ప్రత్యేక తరగతుల నిర్వహణ, పిల్లల మనస్తత్వం పై ఫీడ్ బ్యాక్ అందించాలన్నారు. ప్రతి మండలం నుండి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ సబ్జెక్టు ఇచ్చారును ఎంపిక చేసి సన్మానిస్తామని కలెక్టర్ తెలిపారు. డీఈఓ రాధాకిషన్, జిల్లా పరిషద్ సీఈఓ శైలేష్, సంక్షేమాధికారులు విజయలక్ష్మి, కేశూరం, డిపిఓ సాయిబాబా, ఆర్డీఓ సాయి రామ్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, మండల విద్యాధికారులు, హెడ్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖే డిపోలో మేనేజర్ మలేశయ్య ఆధ్వర్యంలో సోమవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సీనియర్ అసిస్టెంట్ రామలక్ష్మి మాట్లాడుతూ... పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యతోనే మహిళలకు చైతన్యం వస్తుందన్నారు. న్యాయం, చట్టంపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు స్వయం కృషితో ఎదిగి అన్ని రంగాల్లో సత్తా చాటాలన్నారు. మహిళల సౌకర్యాల కోసం ఆర్టీసీ మెరుగైన కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా మహిళ మణులకు ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించి స్వాగతించారు. టీచర్లు, కవిత,వరలక్ష్మి, గర్ల్స్ హై స్కూల్ టీచర్లు, బి. నిర్మల, మల్లేశ్వరి, నీలమ్మ, తస్లీమ్ సుల్తానా,జుబేర బేగం, ఆర్టీసీ కండక్టర్స్ యమునా, జానా బాయ్ ఏ ఎం టి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ధనుంజయ్, మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త ఫిర్యాదుపై డీఎల్పీఓ విచారణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని 606 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణంపై స్థానికుడు ఉప్పులేటి బాబు లోకాయుక్తలో దాఖలు చేసిన పిర్యాదుపై సోమవారం హుస్నాబాద్ డివిజన్ డీఎల్పీఓ రాజీవ్ కూమార్ క్షేత్ర స్థాయిలో సందర్శించి విచారణ చేపట్టారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యలయంలో సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీఓ విష్ణువర్ధన్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, గ్రామస్తుల సమక్షంలో పిర్యాదుదారుడు, నిర్మాణ దారుడు ఇరువురి వద్ద నుండి అధారిత ధృవపత్రాలతో పాటు లిఖిత పూర్వక వాంగ్మూలాలను డీఎల్పీఓ సేకరించారు. విచారణలో సేకరించిన ధృవపత్రాలు,వాంగ్మూలాల అధారంగా నివేదిక రుపొందించి పై అధికారులకు అంధజేయనున్నట్టు డీఎల్పీఓ రాజీవ్ కూమార్ తెలిపారు.

మాముల్ల ఆరోపణపై వాగ్వాదం..

పలువురు స్థానిక ప్రజాప్రతినిధులకు, వార్డ్ సభ్యులకు లక్షల్లో మాముల్లందజేశానని అక్రమ నిర్మాణదారుడు చేసిన ఆరోపణలపై నిజానిర్ధారణ కావాలని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, డీఎల్పీఓ రాజీవ్ కూమార్ సమక్షంలో వార్డ్ సభ్యులు, గ్రామస్తుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తహసీల్దార్ నాగజ్యోతి హయంలో 606 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా కట్టుదిట్టమైనా చట్టపరమైన చర్యలు చేపట్టిందని.. ఆమే బదిలీ అనంతరం పలువురు రెవెన్యూ శాఖ అధికారులు మాముళ్ల మత్తులో ప్రభుత్వ భూమిని అక్రమ నిర్మాణదారుడికి కట్టబెట్టారని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తహసీల్దార్ తన విధుల్లో నిర్లక్ష్యాన్ని వీడి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అక్రమ నిర్మాణ దారుడి నుండి ప్రభుత్వ భూమి రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

తన్వీర్‌కు శుభాకాంక్షలు వెల్లువ, సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ మంత్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదోద్దీన్ తనయుడు మహమ్మద్ తన్వీర్‌ను మైనారిటీ సంక్షేమ శాఖ రాష్ట్ర సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ హర్ష వ్యక్తం చేస్తూ.. ఆదివారం రాత్రి మహమ్మద్ తన్వీర్‌ను ఆయన స్వగృహంలో కలిసి పూలమాలలు, శాలువాతో సన్మానించారు. మాజీ సర్పంచ్ వెంకటేశం, ప్రభువు, కేతకి సంగమేశ్వర దేవస్థానం మాజీ చైర్మెన్ నర్సింలు గౌడ్, రాజు, నరసింహులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన ఎం.డీ తన్వీర్‌కు హద్నూర్, న్యాల్‌కల్, కల్‌బేమల్, మామిడిగి, బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్‌లోని ఆయన స్వగృహంలో శాలువా, పూలమాలతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. హద్నూర్ సర్పంచ్ వీరమని రాజ్ కుమార్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్, ఎంపీటీసీ సలీం, కల్‌బేమల్ సర్పంచ్ మహిపాల్, మామిడ్గి చంద్రప్ప, న్యామతాబాద్ సరిత దేవదాస్, బసంత్‌పూర్ శ్యామల సంజీవ్, సత్యనారాయణ, నాగేష్ కలిసిన వారిలో ఉన్నారు.


బీజేపీ పాలనలో దళితులపై దాడులు రెట్టింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ పాలనలో దళితులపై రెట్టింపుస్థాయిలో దాడులు పెరిగాయని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేలమాణిక్ ఆరోపించారు. సోమవారం కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశం కేవల్ కిషన్ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. హిందుత్వ ఎజెండాను అమలు చేస్తు దేశంలో అలజడులకు ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తున్నదన్నారు. ఓవైపు కార్పొరేట్ లకు ఎర్రతివాచి పరుస్తూ మరోవైపు తన మతోన్మాద దుశ్చర్యలతో పేద ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్న దన్నారు. పేద ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా ఈ తొమ్మిదేళ్ల బిజెపి పరిపాలనలో దళితులు గిరిజనులు మహిళలు మైనారి టీలు టార్గెట్‌గా చేసుకొని రెట్టింపు స్థాయిలో దాడులు చేస్తున్నదన్నారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చే నటికీ 40,072 దాడులు సంఘటనలు జరిగితే.. తర్వాత 2021 సంవత్సరం నాటికి అవి 50,900 సంఘటనలకు పెరిగాయ న్నారు. 75 ఏళ్ల స్వాతంత్రం తర్వాత కూడా ఈ దాడులు హత్యలు, లైంగికదా డులు జరగడం సిగ్గుచేటన్నారు. ఈ దాడుల నుంచి రక్షణ పొందటానికి 1989లో వచ్చిన ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని ప్రభు త్వాలు వనిగట్టుకొని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఈ చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను పట్టపగలే కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నదన్నారు. దీంతో రిజర్వేషన్ల ఉనికి దెబ్బతిని.. సామాజిక న్యాయం సమాధి చేయబడుతున్నదన్నారు. 75 శాతం పెరిగిన ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా మెజారిటీ ప్రజలకు సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 14న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, సహాయ కార్యద ర్శి ప్రవీణ్‌కుమార్, రాజు, జయరాం, మహేష్, మల్లేశం, గంగారాం, శివ, సుధాకర్, గణపతి, శ్రీను, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 2
సంగారెడ్డి
మంగళవారం 07 మార్చి 2023



మహిళలకు రక్షణ కరువైంది



నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని.. మహిళా రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి అమలు చేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం సదాశివపేటలో మహిళా సమాఖ్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మెడికో ప్రీతికి న్యాయం చేయాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో తమ లక్ష్యాలను సాధించి ఉన్నత ఉద్యోగాల్లో నిలబడాలని పిలుపునిచ్చారు. మహిళలకు రాజకీయాల్లో 50శాతం రిజర్వేషన్లను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలందరూ మహిళా దినోత్సవాన్ని జరుపుకొని తమకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గుర్తింపుని చాటాలన్నారు. మహిళా సమాఖ్య నాయకులు బుజ్జమ్మ, సీపీఐ నాయకులు తాజుద్దీన్, శంకరప్ప, సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పై మురుగు నీరు.. ఆగ్రహించిన మంత్రి





నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మురుగు నీరు పారుతున్న పట్టించుకోకుండా వ్యవరిస్తున్న పంచాయతీ అధికారులపై మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కావడానికి జాతీయ రహదారిపై వెళ్తున్నప్పుడు.. రోడ్లపై మురుగు నీరు చూసి అధికారులను నిలదీశారు. ఈంతో స్పందించిన అధికారులు జేసిబి సహాయంతో కాలువలు చేసి మురుగు నీటిని రోడ్డు పైకి రాకుండా చేశారు. గతంలో ఎన్నిసార్లు దీనిగురించి వాహన చోదకులు అధికారులను అడిగిన పట్టించుకోవడం లేదు.. కానీ మంత్రి నిలదీయడంతో సమస్యను పరిష్కరించారు.



ఖేడ్ క్రీడాకారుల అద్భుత ప్రదర్శన

నవతెలంగాణ-నారాయణఖేడ్

సంగారెడ్డిలో జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఖేడ్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చూపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రమేష్ పార్టనర్, మూడో బహుమతి ఖలీల్ పార్టనర్ సాధించారు. కాగా వారికి నారాయణఖేడ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాజిద్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్‌తో పాటు అసోసియేషన్ బృందం అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు అబ్దుల్ సాజిద్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడాకారులు ఎక్కడికి వెళ్లినా.. తిరుగు లేని విజయంతో తిరిగి వస్తున్నరన్నారు.ఖేడ్‌లో బ్యాడ్మింటన్ స్టేడియం పనులను సంబంధిత అధికారులు, నాయకులు త్వరితగతిన ప్రారంభించాలని కోరారు.



పేదింటికి మధుసూదన్ రెడ్డి సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని దాదిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ భార్య పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు పటాన్చెరు ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి రూ.రూ.15 వేల ఆర్థిక సాయాన్ని శ్రీనివాస్ కుటుంబానికి అందజేయించారు. ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జింకల శివరాజ్ బృందం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తో చైర్మెన్ లోపాలికారి ఒప్పందం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట అధికార పార్టీ మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య కాంగ్రెస్ పార్టీతో లోపాయి కారి ఒప్పందం చేసుకొని ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారని.. చైర్మన్‌పై అసమతి తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు దుర్గేష్, చందర్, నాగరాజు, భవాని, భారతి తదితరులు ఆరోపించారు. సోమవారం వారు జోగిపేటలో స్థానిక విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. చైర్మన్ ఒంటెద్దు పోకడలతో ఇలాంటి పరిస్థితులు వచ్చాయని వారన్నారు. అధికార పార్టీ కౌన్సిలర్లను పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు తామంతా సహనంతో ఉంటున్నామని, చైర్మన్ మాత్రం తన వైఖరి మార్చుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ తో చేతులు కలిపిన చైర్మన్ ను పార్టీ నుంచి బహిష్కరించాలని, పదవి నుంచి బర్తరఫ్ చేయాలనిడిమాండ్ చేశారు. చైర్మన్ దిగిపోయే వరకు తాము ఊరుకోమన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మాధవి, భాగ్యలక్ష్మి, సుమిత్ర, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం, నాగరత్నం గౌడ్, లక్ష్మణ్, రవీంద్ర గౌడ్, వెంకటేశం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

నవతెలంగాణ-జిన్నారం

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దామని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్ము గౌని రవీందర్ గౌడ్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా నల్తూరులో నిర్వహించిన సమావేశ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. భారత జూడో యాత్ర, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి యాత్ర పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. గ్రామాల్లో పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నేడు ఆదరణ పెరగడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా జిన్నారం మండలం నల్తూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నీ జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్ పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి ల సమక్షంలో నల్తూరు గ్రామ పార్టీ గౌరవ అధ్యక్షులుగా నకిర్తి రమేష్, అధ్యక్షులుగా కొర్లకుంట రాజు.యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా యాట శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షుడిగా శ్రీకాంత్

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షుడిగా న్యాయవాది అల్లే శ్రీకాంత్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఆదివారం రాత్రి కాలనీలో సభ్యులు 2023-25 సంవత్సరానికి గాను సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రెండోసారి గత కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ సభ్యులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అభివృద్ధి లక్ష్యంగా కమిటీ పని చేసేలా కృషి చేస్తానన్నారు.

పశువుల ఆస్పత్రికి అనారోగ్యం

- ఉదయం 11 గంటలు దాటినా ఆసుపత్రికి రాని డాక్టర్
- ఇదేంటని అడిగిన రైతులకు నిర్లక్ష్యపు సమాధానాలు
- మూగజీవాలతో గంటల తరబడి ఆసుపత్రి దగ్గరే నిరీక్షణ



నవతెలంగాణ-పుల్కల్

ప్రభుత్వాస్పత్రి వైదుల నిర్లక్ష్యంతో మనుషులే కాదు.. మూగజీవాలు కూడా ఇబ్బందులు పడుతున్నాయి. పశు వైద్యాధికారులు సమయపాలన పాటించకపోవడంతో రైతు లు గంటల తరబడి ఆసుపత్రిలోనే జీవాలతో నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొన్నది. పనులు మానుకుని జీవాలను ఆసుపత్రికి తోలుకొస్తే.. వైద్యులు కనీసం అందుబాటులో కూడా లేక పోవడంతో పుల్కల్ మండల ప్రజలు తరచూ ఇబ్బం దులు పడుతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమా ర్లు అధికారులకు విన్నవించినా పరిష్కారం లభించలేదు. తాజాగా సోమవారం కూడా ఇదే పరిస్థితి ఎదురవడంతో ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. వేతనాలు తీసుకుంటున్న వైద్యులుఎందుకు అందుబాటులో ఉండట్లేదని ప్రశ్నించారు.

పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలకు సోమవారం రోజున పలువురు ప్రజలు తమ మూగ జీవాలను చికిత్స కోసం తోలుకువచ్చారు. అయితే ఉదయం 11 గంటలు దాటినా ఏ ఒక్క వైద్య సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో లేకుండా పోయారు. దీంతో పలువురు నేరుగా పశు వైద్య ఆసుపత్రి డాక్టర్‌ను ఫోన్ ద్వారా సమాచారం అడిగారు. అయితే ఆ డాక్టర్ మాత్రం 'తాను ఈరోజు డ్యూటీకి రాను అని.. ఏం చేసుకుంటారో చేసుకోండి' అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని వారు వాపోయారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండాల్సిన డాక్టర్లే ఇలా మాట్లాడడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వేతనాలు సరిగ్గా తీసుకుంటున్నప్పుడు.. విధులను ఎందుకు సక్రమంగా నిర్వహించరని మండిపడుతు న్నారు. ఆసుపత్రి నిర్మించి 50 ఏండ్లు గడుస్తున్నదని.. ఇన్నేండ్ల కాలంలో ఇలాగ నిర్లక్ష్యంగా మాట్లాడిన డాక్టర్‌ను ఇంతవరకు చూడలేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ ఇలాంటి సమస్యలే ఎదురయ్యాయని.. ఈ విషయాన్ని పలు మార్లు అధికారులకు సైతం విన్నవించామన్నారు. అయినప్పటికీ తమకు ఈ కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పొలం దగ్గర పనులన్నీ మానుకుని జీవాలను ఆసుపత్రికి తీసుకువచ్చామని.. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి అక్కడే నిరీక్షించాల్సి పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేశారు. వేసవి కాలం ప్రారంభమైందని.. ఈ సమయంలో మామూలుగా జీవాలు రోగాల భారిన పడుతా యన్నారు. కాబట్టి రైతులు జీవాలను ఆసుపత్రికి తొలుకువ స్తున్నారని.. వైద్యులు కూడా ఈ సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా అధికారులు స్పందించి.. నిర్లక్ష్యంగా మాట్లాడిన ఇక్కడి వైద్యుడిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేని యెడల పశు కాపరులంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఇదే విషయమై డాక్టర్ శ్రీకాంత్‌ను విలేకరి వివరణ కోరగా.. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. మాకు ఫోన్ చేసే అధికారం మీకు ఎక్కడ ఉంది.. మీరు ఏం చేస్తారో చేయండి అంటూ దురుసుగా మాట్లాడారు. ఇక్కడ కాకుంటే మరో చోట ఉద్యోగం చేసుకుంటా.. మా సమయపాలన గురించి అడిగే హక్కు మీకు మాత్రం లేదని నిర్లక్ష్యంగా మాట్లాడారు.

గీతమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై వర్క్‌షాప్

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ లోని, గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 23-24 తేదీలలో 'కృత్రిమ మేథ, దాని వినియోగం' అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించనున్నట్టు ఆ విభాగాధిపతి డాక్టర్ మోతహర్ రెజా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. కృత్రిమ మేథలో తాజా పరిణామాలను చర్చించడానికి, వివిధ రకాల వినియోగాలను అన్వేషించడానికి పరిశోధకులు, నిపుణులు, విద్యార్థులకు ఈ వర్క్ షాప్ వేదికగా తోడ్పడుతుందన్నారు. కృత్రిమ మేథా రంగంలో వారి జ్ఞానాన్ని, అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి విద్యావేత్తలు, పారిశ్రామిక నిపుణులను ఒకచోట చేర్చడం ఈ వర్క్ షాప్ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, కంప్యూటర్ ఎవిజన్, రోబోటిక్స్‌తో సహా కృత్రిమ మేథకు సంబంధించిన అనేక రకాల అంశాలను ఈ కార్యశాలలో చర్చిస్తామని డాక్టర్ రెజా తెలిపారు.ఇందులో పాల్గొనేవారికి కృత్రిమ మేథా సిస్టమ్ ను అభివృద్ధి చేయడం, అనులు చేయడంలో ఎదురయ్యే సవాళ్లు, అవకాశాల గురించి చర్చించడానికి ఈ వర్క్ షాప్ అవకాశం కల్పిస్తుందన్నారు. కృత్రిమ మేథలో ఆచరణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలక ప్రసంగాలు, శిక్షణా కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యశాలలో గోడపత్రికల తయారీని కూడా ప్రోత్సహిస్తున్నామని, ఆయా పరిశోధకులు తను పరిశోధక ఫలాలను ఇతరులతో పంచుకోవచ్చని, ఆయా పోస్టర్లను ఈనెల 20వ తేదీలోగా సమర్పించాలని డాక్టర్ రెజా సూచించారు.ఇందులో పాల్గొన దలచినవారు, పేర్ల నమోదు, రుసుము, ఇతర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ కె.కృష్ణ లేదా డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డిలను dkummari@gitam.edu / mdoodipa@gitam.edu ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలన్నారు.

మోడల్ మార్కెట్ యార్డు నిర్మాణం హర్షణీయం

నవతెలంగాణ-జహీరాబాద్

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొదటగా డీసీఎంఎస్ శాఖ ఆధ్వర్యంలో మోడల్ మార్కెట్ యార్డ్‌ను ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తున్నదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన శివకుమార్ డీసీఎంఎస్ చైర్మన్‌గా ఉండడంతో పెద్ద మొత్తంలో నిధులు జహీరాబాద్‌కి తీసుకొస్తున్నాడన్నారు. ఇకముందు కూడా రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి.. సబ్సిడీపై ఎరువులను విత్తనాలను అందిస్తుందన్నారు.



ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, మైనార్టీ సంక్షేమ శాఖ స్టేట్ మెంబర్ మహమ్మద్ తన్వీర్, సీడీసీ,చేర్మన్, ఉమాకాంత్ పాటిల్, మంకాల్ శుభాష్, షేక్ ఫరీద్, హుగెలి రాములు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేలా కృషి చేయాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

59 జీ.వో కింద అర్హులైన లబ్దిదారులు ఇళ్ల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోగా.. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. శరత్ కుమార్ చేతుల మీదుగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో లబ్దిదారులకు ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేశారు. అయితే మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తి, బాలాజీ నగర్ కాలనీతో పాటు వివిధ కాలనీలలో 59 జీ.వో కింద అధికారులు ఎలాంటి పరిశీలనా సర్వే చేపట్టలేదని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇదే విషయాన్ని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి లబ్దిదారులకు న్యాయం చేయాలని విన్నవించారు. కాగా వీటిపై విచారణ జరిపించి వారికి ఇళ్ల పట్టాలు అందించే విధంగా కృషి చేయాలని మంత్రి హరీశ్‌రావును కలెక్టర్ శరత్ కుమార్‌ను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పేదల ఇళ్ల పట్టాలకు సహకరించిన మంత్రి హరీశ్‌రావుకి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ లకు చంద్రారెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, తహసిల్దార్ దశరథ్, కౌన్సిలర్లు, అధికారులు, బొల్లారం మున్సిపల్ నాయకులు వెంకటయ్య , సాయి, లబ్దిదారులు పాల్గొన్నారు.

తెలంగాణ బచావో సదస్సులో భారీగా పాల్గొనాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో మార్చి 10న నిర్వహించే ఛలో హైదరాబాద్.. 'తెలంగాణ బచావో' సదస్సును జయప్రదం చేయాలని టీజేఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మోగడంపల్లి ఆశప్ప ఆధ్వర్యంలో రేజింతల్ గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశప్ప మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు అయినా నీళ్లు, నిధులు, నియామకాలను కేసీఆర్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన 1200 మంది అమరవీరుల కుటుంబాలను ఆదుకోకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. తెలంగాణ బచావో సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో నాటి ఉద్యమ జ్ఞాపకాలను యాది చేసుకుందామని, మిలియన్ మార్చ్‌ను గుర్తు చేసుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో బి.శేఖర్, జి. సంగమేష్ , గోపాల్, గులాం, ముగ్బుల్, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ నాయకుడి తండ్రి మాజీ సర్పంచ్ భావుద్దీన్ జ్ఞాపకార్థం సదాశివపేట ముర్షద్ దర్గా క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టేట్ లెవెల్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు రూ.4 లక్షల చెక్కును బహుమతిగా అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రానున్న రోజులలో టీ20మ్యాచ్‌లు ఆడటానికి సదాశివపేట నుండి క్రీడాకారులు తయారు కావాలన్నారు. యువకులు చదువుతోపాటు క్రీడల పైన ఆసక్తి చూపాలన్నారు. గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపుకు నాంది గా భావించి ముందుకు పోవాలన్నారు. ముర్షద్ దర్గా అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం ఉంటుందన్నారు. విశాలమైన క్రీడా ప్రాంగణంలో 15 రోజులలో లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. పేట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, డిసిసిబి జిల్లా చైర్మన్ శివ కుమార్, ఎంపీపీ తొంట యాదమ్మ, పురపాలక సంఘం కమిషనర్ కృష్ణారెడ్డి, సదాశివపేట డిసిసిబి చైర్మన్ రత్నాకర్ రెడ్డి, పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ పట్టణ మండల పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న. పెద్ద గొల్ల అంజనేయులు కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పులి మామిడి రాజు. విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చింత సాయికుమార్, తదితర మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

భవిష్యత్ అంతా యువతరానిదే

నవతెలంగాణ-జిన్నారం

రేపటి భవిష్యత్తు అంతా యువతరానిదే అని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో సోమవారం 60 మంది యువకులు ఎస్ఎంఆర్ యువసేన లో చేరిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. అంతకు ముందు స్థానికంగా గల భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు చేస్తున్న సేవా కార్యక్ర మాలకు స్పందిస్తూ యువత ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నీలం మధు ముదిరాజ్‌కు యువకులు, ప్రజలు భారీగా స్వాగతం పలికారు. జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, జిన్నారం మండలం ఎస్ ఎమ్ ఆర్ యువసేన ప్రతినిధులు నారబోయిన శ్రీనివాస్, వినోద్, రవి, సురేష్, భాస్కర్,ప్రవీణ్, బాబు, బిక్షపతి, శ్రీకాంత్,బబ్బులు,మధు, సాయి, కుమార్, బిక్షపతి, విజయ్, శెంకర్, యాదయ్య, స్వామి, ప్రసాద్, సిద్దిక్, నాని, శ్రీనివాస్, యాదగిరి, పోచయ్య, లడ్డు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పన్నుల పై ఉన్న శ్రద్ధ.. డ్రైనేజీ వ్యవస్థ పై ఎందుకు లేదు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

పన్నుల పై ఉన్న శ్రద్ధ.. డ్రైనేజీ వ్యవస్థ పై ఎందుకు లేదని బీజేపీ సీనియర్ నేత కెజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గాంధీనగర్‌లో డ్రైనేజీ, వీధి దీపాలు, మంచి నీళ్ళు అభివృద్ధి సంక్షేమం ఇవ్వకుండా గత ఐదు ఏండ్లుగా ఇంటి పన్నుల కట్టించుకుంటున్నారన్నారు. గతంలో రూ.200 ఉన్న టాక్స్ ఇప్పుడు రూ.5000 పెంచారని.. వెంటనే ఈ పన్నులు కట్టాలని నోటిసులు కూడా ఇచ్చారని.. ఇది ఎంతవరకు సమంజసమన్నారు. అసలు గాంధీనగర్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పటికైనా గాంధీనగర్‌లో డ్రైనేజీ, వీధి దీపాలు, మంచి నీళ్ళు వ్యవస్థ కల్పించాలని లేనిపక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



అంబరాన్నంటిన మహిళా దినోత్సవ సంబరాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు పారిశ్రామికవాడలో సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు అంబరానంటాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఇంటి నుండి అంతరిక్షం వరకు తమ సత్తా చాటుతున్న నేటికీ గృహ హింసకు గురి కావడం బాధాకరమన్నారు. మహిళల పట్ల మార్పు తమ గృహాల నుండే మొదలు కావాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల ఆర్థిక సాయం సమృద్ధికి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన దళిత బంధులో మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ప్రత్యేకంగా మహిళల రక్షణ కోసం షీ టీం, సఖి సెంటర్లు ఏర్పాటు చేసి వారికి భద్రతపై నమ్మకం కలిగించిందన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేకంగా రుణాలు అందించడంతో పాటు వుమెన్ హబ్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో బాల్యం నుండే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకంగా చలనచిత్ర, టీవీ పరిశ్రమలో మహిళలను విలన్లుగా చిత్రీకరించడం తగ్గించాలని కోరారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం పట్ల ఆమె శుభాభినందనలు తెలిపారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడు తు ము ఖ్యమంత్రి కేసీఆర్ మహిళా పక్షపాతి అని, మహిళా సంక్షేమానికి అను నిత్యం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో మహిళల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. 2469 మహిళా సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో 226 కోట్ల రూపాయలు రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. పోలీసు నియామకాల సందర్భంగా జీఎంఆర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షణ శిబిరంలో సైతం అత్యధికంగా యువతులు పాల్గొని ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మహిళల ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటామన్నారు.జిల్లా అదనపు ఎస్పీ ఉమా విశ్వనాథ్ మాట్లాడుతు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను అమలులోకి తెచ్చిందని తెలిపారు. షీ టీంలో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నా మన్నారు. మహిళల పట్ల వివక్షత భావం చాలా వరకు తగ్గిందని, అన్ని రంగాల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ దూసుకెళ్తున్నారని అన్నారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు భీమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుండెపోటు వచ్చినప్పుడు చేపట్టాల్సిన సిపిఆర్ పై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోడలు డాక్టర్ కిరణ్మయి విష్ణువర్ధన్ రెడ్డి, ఇన్చార్జి డిఈఓ విజయ, తదితరులు తమ అనుభవాలను వివరించారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.



ఎమ్మెల్సీగా చెన్నకేశవరెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-జోగిపేట

మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు మానయ్య పిలుపునిచ్చారు. సోమవారం జోగిపేటలో పీఆర్‌టీయూ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు కలిగి ఉన్న ఉపాధ్యాయులు చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. అనంతరం జోగిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి టి.మదన్ గోపాల్, అందోలు మండల శాఖ అధ్యక్షులు యస్ నరోత్తం కుమార్, ప్రధాన కార్యదర్శి బి.రాజమల్లు,చౌటకూర్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి బాలరాజు, సదాశివపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మరియు జిల్లా, రాష్ట్ర, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
మంగళవారం 07 మార్చి 2023



మండుటెండలో మత్తడి పోస్తున్న హకీంపేట డ్యాం



నవతెలంగాణ-వెల్దుర్తి : హకీంపేట డ్యాం సోమవారం అలుగు పాదింది. దీంతో మండల పరిధిలో ఉన్న శెట్టిపల్లి కలాం దామరంచ ఉప్పు లింగాపూర్ గ్రామాలకు చెందిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఉన్న శెట్టిపల్లి కలాం దామరంచ ఉప్పు లింగాపూర్ గ్రామాలకు చెందిన రైతులు చెక్ డ్యామ్‌లో నీళ్లు ఉన్నాయని వరి నాట్లు వేసుకొని పంటలు పండించుకుందామనే క్రమంలో చెక్ డ్యాములు ఎండిపోవడంతో రైతులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. పంటలన్నీ బీటలు వారి ఎండిపోయే ప్రమాదం ఉండడంతో గత వారం రోజుల క్రితం మూడు గ్రామాలకు చెందిన రైతులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి స్వయంగా కలిసి కాళేశ్వరం నీళ్లను వదిలి మా పంటను కాపాడవలసిందిగా కోరారు.అందుకు సంబంధించి ఎమ్మెల్యే మదన్ రెడ్డి త్వరలోనే నీళ్లను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. వారం రోజుల్లోనే వదిలి పంట పొలాలు ఎండకుండా కాపాడినందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మదన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘం అధ్యక్షులు



యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-నిజాంపేట

యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ యాదవ సంఘం నాయకులు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని కోరారు. మెదక్ జిల్లా పరిధిలోని 22 మండలాలు నాలుగు మున్సిపాలిటీలకు చెందిన యాదవ సంఘం అధ్యక్షులు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూలపల్లి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని త్వరలోనే స్థలం కేటాయించి స్థలంలో భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి యాదవ సంఘానికి వచ్చే ప్రతి సంక్షేమ ఫలాన్ని ప్రతి గ్రామ యాదవ సంఘం సభ్యులందరికీ అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్ యాదవ్, కృష్ణ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, రామ్ చరణ్ యాదవ్, తదితర యాదవ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

సంపూర్ణ విద్య, వైద్యంతోనే ఆర్థికాభివృద్ధి

- మన ఊరు మనబడి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ సింగయపల్లి నర్సింగరావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు
- రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గిరిజన తండాల అభివృద్ధి : ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

విద్య వైద్యం సంపూర్ణంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ సింగయ్యపల్లి నర్సింగ రావు అన్నారు. సోమవారం మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా శివ్వంపేట ఉన్నత పాఠశాల, చిన్న గొట్టిముక్కలలోని ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల సుందరీకరణ అభివృద్ధి పనులకు నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షాలతో కలిసి మన ఊరు మనబడి, ఉపాధి హామీ, సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ముందుగా శివ్వంపేట మండల కేంద్రంలో కోటి 60 లక్షల 69 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణం, పాఠశాల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిన్నగొట్టి ముక్కలలో సుమారు 87 లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకును, డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. కోటి 7 లక్షల 43 వేల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతులు, శౌచాలయాలు, ప్రహరీ గోడల నిర్మాణం, రూ.2.28 కోట్ల ఖర్చుతో అంగన్వాడి, అదనపు తరగతి గదులు నిర్మాణం, బ్యాడ్మింటన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చిన్న గొట్టిముక్కుల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగ రావు మాట్లాడుతూ విద్య, వైద్యరంగం సంపూర్ణంగా అభివృద్ధి చెందిన నాడే ఆర్థికంగా అభివృద్ధి సాధించినట్లన్నారు. కొన్ని గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టుగా విద్య, వైద్యరంగం పై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, డిజిటల్ లెర్నింగ్ పద్ధతి ద్వారా బోధనా జరిపి వాటి ఫలితాల ఆధారంగా మిగతా ప్రాంతాలలో అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లన్నారు ఆర్థిక విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, చక్కటి మానవ వనరులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చదువుకున్న, ఆరోగ్యవంతులైన యువత పేదరికం పారద్రోలడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ నర్సింగ రావు సహాయ, సహకారాలు, అధికారులతో సమన్వయం, సహకారాలతో ఏ మచ్చ లేకుండా నర్సాపూర్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు పరుస్తున్నామన్నారు. అభివృద్ధి అనేది ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమ దృష్టితో చూస్తూ తపనతో పనిచేస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమాన్ని తరచు అధికారులతో సమీక్షిస్తూ పనులు వేగవంతంగా నాణ్యతతో చేసేలా కృషి చేస్తున్నామన్నారు . ప్రభుత్వం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు అభ్యాస దీపికలు అందజేశామని, సాయంకాలం స్నాక్స్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పీటీసీ మహేష్ గుప్తా , ఎంపీపీ హరికృష్ణ,ఆర్డీఓ సాయిరాం, డీఈఓ రాధా కిషన్, డిపిఓ సాయిబాబా, మిషన్ భగీరథ అధికారి కమలాకర్ ,మండల ప్రత్యేక అధికారి నరసయ్య, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ సిడిపిఓ హేమం భార్గవి సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో ఆర్టీసీ కార్గో కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- నిజాంపేట

మండల కేంద్రంలో సోమవారం టీఎస్ఆర్టీసీ మెదక్ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గో సెంటర్‌ను అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్టు మేనేజర్ దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆర్టీసీ సిబ్బందిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీ సౌజన్యంతో ప్రజలకు మరింత చౌకగా కార్గో సేవలను అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మండల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అతి తక్కువ సమయంలో తమతమ వస్తువులను గమ్యస్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీ కార్గో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఇఎం మారుతి, ఆర్ సి ఓ శ్రీనివాస్, డిఎంఈ పాతస, పిసి ఏజెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సహజ రంగులతో హోలీ పండుగ జరుపుకోవాలి



ఎమ్మెల్యేపద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్ : సహజ రంగులలో హోలీ పండుగ నిర్వహించుకో వాలని, హోలీ పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కే.చంద్ర శేఖర్‌రావు నాయకత్వంలో దినదినాభివృద్ధి సాధిస్తూ, అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు ఆనందోత్సాహలతో హోలీ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల జీవితాల్లో వెలు గులు విం జిమ్ముతున్నాయని పేర్కొన్నారు. చిన్నా, పెద్ద, ఆడా, మగ తేడా లేకుండా ఉత్సాహంగా హోలీ పండుగలో సహజమైన రంగులనే వాడాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నవతెలంగాణ- కొల్చారం

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం రంగంపేట శివారులో సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, మృతుని అన్న కుమారుడు వెంకటేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు జిల్లా పొదిలి మండలం కాట్రవారిపాలెం గ్రామానికి చెందిన బండారి ఆంజనేయులు (40) అనుమానాస్పద స్థితిలో రంగంపేట శివారులోని పెద్దమ్మ గుడి వైపు వెళ్లే మట్టి రోడ్డుపై మృతదేహం ఉన్నట్లు తెలిపారు. మృతుడు గత రెండు సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా బాల్కొండలో టాఫీ మేస్త్రి పని చేస్తున్నట్లు తెలిసింది. మృతుని అన్న కుమారుడు వెంకటేష్ గత మూడు నెలలుగా రంగంపేటలో ఉంటూ చుట్టుపక్కల గ్రామాలలో సిసి రోడ్డు పనులు చేస్తున్నాడు. అతని వద్ద పనిచేయడానికి గత శనివారం ఆంజనేయులు వచ్చాడు. మద్యం సేవించి పనికి రావద్దని వెంకటేష్ చెప్పడంతో ఇంటికి వెళ్తున్నానని వెళ్లిన ఆంజనేయులు రెండు రోజులుగా ఆచూకీ లేదు. తీరా సోమవారం ఉదయం రంగంపేట శివారులో గుర్తుతెలియని శవం ఉన్నట్లు తెలవడంతో అక్కడికి వచ్చి చూడగా తన బాబాయి వెంకటేష్ అని గుర్తించారు. మృతునికి భార్య అలవేణి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. మృతుని అన్న కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ తారా సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా హోలీ పండుగ



నవతెలంగాణ-వెల్దుర్తి

హోలీ హోలీ రంగ హోలీ అంటూ వారం రోజులపాటు కోలలు వేస్తూ ఇంటింటికి తిరుగుతూ యువత సోమవారం తెల్లవారుజామున కూడలి వద్ద కాముని దహనం చేశారు. అనంతరం రంగుల కేళి ఆటలాడుతూ ఒకరిపై ఒకరు రంగులను పూసుకొని ఆనంద పరవశంలో మునిగిపోయారు. అనంతరం డప్పు సప్పుల్లా మధ్య ఇంటింటికి తిరుగుతూ, ఇచ్చింది తీసుకుంటూ పాటలు పాడుతూ వెళ్ళిపోయారు

14న సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మెదక్ రూరల్ : జిల్లా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 14న ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ అధ్యక్షురాలు హేమలతా శేఖర్ గౌడ్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించనున్నామని జిల్లా పరిషత్ సీఈఓ వెంకట శైలేష్ సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్‌రావుతో పాటు పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, గ్రంధాలయ సంస్థ , డిసిసిబి, డిసిఎం ఎస్ అధ్యక్షులు, జెడ్పిటిసి లు, కో ఆప్టెడ్ సభ్యులు, మండల పరిషద్ అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు. కావున జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని అయన కోరారు.

నర్సింగ్ రావుకు స్వాగతం పలికిన జెడ్పీటీసీ



నవ తెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేటలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలు నిర్వహించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి కార్యాలయం ప్రిన్సిపాల్ సెక్రెటరీ సింగయ పల్లి నర్సింగరావును సోమవారం మండల కేంద్రమైన శివంపేటలో జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ,శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్‌లు, పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. శివంపేట పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ నర్సింగ్ రావును జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా , సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్‌లు కోరారు.

బండారి గంగాధర్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో జరుగుతున్న బీరప్ప జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం జాతర ఉత్సవాలకు వచ్చే ప్రజలకు శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయితే అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్న బండారి గంగాధర్‌ను జాతర ఉత్సవాలకు వచ్చిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. మెదక్ జిల్లా ఎంపీపీ ఫోరం అధ్యక్షులు హరికృష్ణ, రాష్ట్ర నాయకులు శ్రీధర్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అభిరామ్, డీఈవోగా కార్తీక్, ఎంఈఓగా దేవిశ్రీ ప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు వినయ్ కుమార్, అరుణ, వినోద్, భాను, రాజు, శ్వేత, పావని, చైతన్య, సోని, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మీయ్యడి నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సోమవారం బాధితుడు నాగరాజు నివాసానికి వెళ్లి పరామర్శించారు. నాగరాజు చికిత్స నిమిత్తం జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ,శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, వార్డు సభ్యులు పోచ గౌడ్, వంజరి కొండల్, పంబల సంతు ,సింహం, తదితరులు ఉన్నారు.

తునికి పోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఎంపిక

- జాతరకు పలువురు మంత్రుల రాక
- తునికి నల్ల పోచమ్మ జాతరకు అందరు సహకరించాలి
- ఎమ్మెల్యే మదన్ రెడ్డి





నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం నూతన ఆలయ అభివృద్ధి కమిటీ ఎంపికతో పరిచయ వేదిక చేశారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గం చైర్మన్ ధర్మకర్తలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఏడుపాయల దుర్గమ్మ ఆలయానికి నిధులు ఇచ్చిన విధంగా నే తునికి నల్ల పోచమ్మ ఆలయానికి ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుతో చర్చిస్తామన్నారు . అమ్మవారి కరుణ కటాక్షంతో ఎక్కువ నిధులు సీఎం నుంచి వస్తే జాతర మరింత అభివృద్ధి చెంది భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంతో పాటు జాతరకు వచ్చే భక్తులకు సరిపోయేటట్టు ట్యాంకును దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్మించే విధంగా కృషి చేస్తానన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జాతరలో అరాచకాలు చేయాలని ప్రయత్నించే వారిని గుర్తించి తన దృష్టికి తెస్తే వారిని ముందస్తు అరెస్టు చేయిస్తామన్నారు. చెడును సహించవద్దు చెడును నిర్మూలించినప్పుడే జాతర అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతరకు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జాతరకు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలతోపాటు మంత్రులు ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తామన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డితోపాటు 15 మంది డైరెక్టర్లను సన్మానించారు. అనంతరం రూ.30 లక్షలతో ఆలయం వద్ద ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అతిథులు సేద తీరడానికి గెస్ట్ హౌస్ నిర్మిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ఎంపీపీలు రాజు నాయక్, వినోద జెడ్పీటీసీ కవిత, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా ఆలయ ఈవో మోహన్ రెడ్డి, మడల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం, శివాంజ నేయులు, మైసగౌడ్, అమర్ సింగ్, సర్పంచులు, సాయిలు ఎల్లం తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ డీఎంహెచ్‌ఓ

పారిశుద్ధ్య విషయమై సిబ్బందిపై మండిపాటు.
విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తాం.
మరమతుల కోసం రూ 29 లక్షలు మంజూరు
8న ఆరోగ్య మహిళ క్లినిక్ ప్రారంభోత్సవం.



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను సోమవారం డీఎంహెచ్ఓ చందులాల్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. హాస్పటల్‌ను కలియతిరిగి పారిశుద్ధ్యం లోపించడం పట్ల సిబ్బందిపై మండిపడ్డాడు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామన్నారు అకౌంటెంట్ నిధులు మంజూరు చేయకపోవడంపై షోకాజ్ నోటీస్ జారీ చేస్తూ, మెదక్ కార్యాలయానికి వచ్చి తీసుకోవాలని హెచ్చరించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ కోసం రూ.29 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం డీఎంహెచ్ఓ చందులాల్ నాయక్ విలేకరులతో మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఇంటిల్లిపాదులు సౌభాగ్యంగా ఉంటారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యం మహిళ అనే ప్రోగ్రామ్ ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగానే వెల్దుర్తి పిహెచ్సిలో ఈ నెల 8న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా ఉమెన్స్ క్లినిక్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు అందరు ఆరోగ్యంగా ఉండడం కోసం ఉమెన్స్ క్లీన్ కు వచ్చి ఎనిమిది రకాల జబ్బులకు సంబంధించిన టెస్టులు చేయించుకొని ఏ హాస్పిటల్లోనైనా మందులు తీసుకోవచ్చని సూచించారు. బ్లడ్ క్యాన్సర్ సర్వేకల్ క్యాన్సర్ వంటి వాటినైనా ప్రాథమిక దశలో గుర్తించి నయం చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రతి మంగళవారం ప్రైమరీ హెల్త్ సెంటర్లో మహిళా డాక్టర్లు మహిళ ఏఎన్ఎం డాటా ఎంట్రీ మహిళలే అందుబాటులో ఉంటారన్నారు. అందుకు మహిళలు నిర్భయంగా డాక్టర్‌తో మాట్లాడి తమకున్న జబ్బుల గురించి క్లుప్తంగా వివరించి నయం చేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష డాక్టర్ సౌజన్య సిబ్బంది ఉన్నారు

ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన పి.వెంకట నర్సింగ్ రావు





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఇన్చార్జి ఎంపీపీగా ప్రస్తుతం మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్న చిన్న చింతకుంట గ్రామానికి చెందిన పి వెంకట నర్సింగ్ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. నర్సాపూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ పలువురు నాయకుల సమక్షంలో ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన పి నర్సింగ్ రావు మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుల సహకారంతో మండలానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మండలాన్ని మరింత అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తానన్నారు. అయితే ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన నర్సింగ్ రావును మండలంలోని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బబ్యా నాయక్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి ,సర్పంచులు కరుణాకర్, శివకుమార్, కవిత రెడ్డి ఊమ్లా నాయక్, ఎంపీటీసీలు సంధ్యారాణి, శోభ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాకు తెర లేపుతున్న బీఆర్ఎస్

- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్

నవతెలంగాణ- కొల్చారం : బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలతో పాటు ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతుందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రగొళ్ల మురళి యాదవ్ అన్నారు. సోమవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులు అధికారులతో కుమ్మక్కై ఇసుక మాఫియా కు తెరలేపుతున్నారని ఆరోపించారు. అలాగే అధికారులు నాయకులు కుమ్మక్కై అనేక అవినీతి అక్రమాలకు తావిస్తున్నారని విమర్శించారు. ఎండాకాల దృష్ట్యా కొన్ని గ్రామాల్లో ఇప్పటివరకు మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటిని ఇప్పటివరకు బాగు చేసిన సందర్భాలు లేవన్నారు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు కేంద్ర ప్రభుత్వం వేసిన రోడ్లే ఉన్నాయి తప్ప గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లన్నీ అధ్వనస్థితికి చేరిన చేరాయని తెలిపారు. ప్రభుత్వమంటే ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలి తప్ప అక్రమాలకు తావు ఇవ్వదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అవినీతి అక్రమాలను ఆపాలని లేనిపక్షంలో ఆం దోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చ రించారు.



పార్టీ మారనందుకే ఎంపీపీ పదవి నుంచి జ్యోతి తొలగింపు

- గిరిజన మహిళను పదవి నుంచి తొలగించారు
- అగ్రవర్ణ కులానికి చెందిన వ్యక్తికి పదవి అప్పగించడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

టీఆర్ఎస్ పార్టీలో చేరనందుకే ఎంపీపీ జ్యోతిపై స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి కక్షగట్టి ఎంపీపీ పదవి నుంచి తొలగించేలా చేశాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డిలు, మండిపడ్డారు. సోమవారం నర్సాపూర్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ జ్యోతిని గిరిజన మహిళ అని చూడకుండా ఎమ్మెల్యే మదన్ రెడ్డి అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎంపీపీ పదవి నుంచి తొలగించారని వారు విమర్శించారు. గిరిజన మహిళను ఎంపీపీ పదవి నుంచి తొలగించి ఆ పదవిని అగ్రవర్ణ కులస్తుడికి కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఇతర పార్టీల నాయకులపై ప్రజా ప్రతినిధులపై స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. అధికారులు మాత్రం అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఎంపీపీ జ్యోతిని పదవి నుంచి తొలగించడమే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా గిరిజన మహిళ అయిన ఎంపీపీ జ్యోతిపై వేసిన అనర్హత వేటును ఎత్తివేయాలని లేకుంటే స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డికి టీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, నాయకులు అశోక్, రషీద్, రిజ్వాన్ పాల్గొన్నారు.



దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శెనగల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ బాలేశం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శెనగలను పండించిన రైతులు దళారుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రంలో మాత్రమే అమ్ముకోవాలన్నారు. ఒక్క క్వింటాల్‌కు రూ.5'335/- మద్దతు ధర కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, కో అప్షన్ ఎక్బల్, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు మల్లేష్,మండల నాయకులు, సర్పంచ్‌లు యాదవ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి వసంతరవు ఎయిఓలు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో పేదలందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లో బస్ డిపో వెనకాల కాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమటి రాజవీరు కాలనీల్లో ఇండ్ల స్థలాలు కలిగిన పేదలకు ప్రభుత్వం పక్క ఇండ్లు నిర్మాణం కోసం రూ.6 లక్షలు మంజూరి చేయాలని కోరారు. ఇంటింటికి తాగునీరు, విద్యుత్, వ్యక్తిగత మరుగుదోడ్లు లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్, బిచ్చాల శ్రీనివాస్, కాలనీ వాసులు బానల రాజయ్య, బానాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా చూసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ గద్ద వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బెజగామలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బెజుగమ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ పంగ మల్లేష్, గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు, వైస్ ఎంపీపీ కృష్ణ, గ్రామ సర్పంచ్ అండాలు సత్యనారాయణ, ఎంపీటీసీ గంగాధర్, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ చిటుకుల మధుసూదన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంగల స్వామి, డిబిఎఫ్ జిల్లా ప్రధన కార్యదర్శి బ్యాగరి వేణు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంతోష్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, సాయిలు, నాగరాజు, ఐలయ్య, రాజు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. సోమవారం నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నేత్ర వైద్యం చేయించుకోలేకపోతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల వారిగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి అక్కడికక్కడే కళ్లద్దాలు ఇవ్వడం అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఐదు రోజులపాటు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కంటి వెలుగు కోసం గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నితీష్ కుమార్, సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ బిక్షపతి, నాయకులు పర్శరాములు ,ఎనగందుల యాదగిరి, వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ దొందు దొందే


- మాజీ మంత్రి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దౌల్తా బాద్

బీజేపీ, బీఆర్ఎస్‌లు దొందు దొందేనని మాజీ మంత్రి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని తిమ్మాపూర్, హైమత్ నగర్, ముబారస్ పూర్ గ్రామంలో ఆత్మగౌరవ యాత్రను చేపట్టగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు శ్రీనివాస్ రెడ్డి. విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రాంత ధనాన్ని దోచుకొని కుబేరులు అవుతున్నారు తప్ప సామాన్య ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని మండిపడ్డారు. స్వరాజ్యం వస్తే మా బతుకులు బాగుపడతాయని నిరుపేద విద్యార్థులకు ఉద్యోగ భద్రత లభిస్తుందన్న ఆశ నీరుగారిపోయిందన్నారు. కేవలం కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి తప్ప నిజమైన ఉద్యమకారునికి పదవులు లేవని ఆయన మండిపడ్డారు. ముత్యం రెడ్డి రోడ్డు వేసిన రోడ్లు గుంతల మయమైతే కనీసం తట్టెడు ఎమ్మెల్యే ఎంపీలు ప్రజల వద్దకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజర్ కర్నాల శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, తాజా మాజీ ఎంపీటీసీ స్వామి, అన్నా రెడ్డి గారి సంపత్ రెడ్డి, సుధాకర్ ,భద్రయ్య ప్రవీణ్ ,జనగాం మల్లారెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు అభినందనీయం



- జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ

నవతెలంగాణ- సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని, కులమతాలకతీతంగా సేవలు చేస్తున్నారని జెడ్పీటీసీ చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. శనివారం వాసవి పారాయణం 41 రోజులు చివరి రోజు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జడ్పీ చైర్మన్ వేలేటి రోజా శర్మ, డాక్టర్ నాగ స్పందన, డాక్టర్ రాధికా రవికాంత్, డాక్టర్ మైత్రి సందీప్, టీచర్ అయిత ఉమారాణి, యాసాల కవిత, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ సోమ వనజ, మాంకాళ నాగరాణి, వాణిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వాసవి వనిత క్లబ్ కూడా చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంప కృష్ణమూర్తి, డిస్ట్రిక్ ఇంచార్జ్ మాంకాల నవీన్ కుమార్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమశివకుమార్, వాసవి క్లబ్స్ ప్రెసిడెంట్స్ చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, వాసవి క్లబ్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి సీఐటీయూ అనుబంధం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ ఉచిత మోటార్ సైకిల్ అందిస్తామని 2022-23 బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని వెంటనే అమలు చేయడానికి సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఉచిత మోటార్ సైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రతి నెల రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే అందమైన సుందర భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికుడికి ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని కోరారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రమాద బీమాను రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచాలని, సహజ మరణాలకి ఇస్తున్న రూ.3 లక్షల నుంచి రూ. 6 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. క్ష 30000 6 లక్షలకు పెంచాలి, సిద్దిపేటలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రాబోయే కాలంలో మరింత పోరాటలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు చింతల నారాయణ, బాలయ్య,పోతురాజు రాజు,సురేష్,మల్లయ్య, యాదయ్య, బాల్ నర్స్, మల్లయ్యమందపల్లి చంద్రం, రాజు, ఇబ్రహీం పురం ఐలయ్య తిరుపతి, కమ్మలింగం,రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-తొగుట

ఆర్ అండ్ ఆర్ కాలనీలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు అధ్యాపకులుగా చక్కని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిక్షిప్తమై ఉందన్నారు.విద్యార్థి దశలో మంచి అలవాట్లు నేర్చుకోవాలని తెలిపారు.విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మల్లేశం, గోవర్ధన్, అర్జున్, శ్రీదేవి, సౌమ్య, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట జెడ్పీహెచ్ఎస్

ఎల్లారెడ్డిపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల సోమవారం స్వయం పాలన దినోత్సవాన్ని గణంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగాలని ఆకాంక్షించారు. డీఈవోగా జి.అభిషేక్, ప్రధానోపాధ్యాయులుగా ఎండి సమీర్, ఉపాధ్యాయులుగా కావ్య, సింధు, అశ్విని, రమ్య, మహేశ్వరి, మమ తా, సంజన, రేణుక, అనూష, వైష్ణవి, చందు, రోహిత్, భాను, అశ్వక్, నగేష్, స్వరాజ్, పర్శరాములు, కార్తీక్ ఉపాధ్యాయులుగా వ్యవరించారు.

ఇంటి పన్నులు తగ్గించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- మాజీ ఎమ్మెల్యే, అఖిలపక్ష,జేఏసీ నాయకులు
- పన్నులు తగ్గించాలని మున్సిపల్ ఎదుట జేఏసీ మహా దీక్ష



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన మహాదీక్షకు జేఏసీ చైర్మన్ పరమేశ్వర్ అధ్యక్షత వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జీ. రాజేంద్రకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి భూ కబ్జాల మీద ఉన్న ప్రేమ చేర్యాల ప్రాంత అభివృద్ధిపై ఏ మాత్రం లేదని విమర్శించారు. మున్సిపాలిటీ పరిసర ప్రాంత ప్రజలు రెక్కాడితే కానీ డొక్కాడని కడు పేదరికంతో జీవనం కొనసాగిస్తూ పన్నులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న వారిపై మోయలేని భారాన్ని మోపి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు, పాలకుల తీరుపై వారు మండిపడ్డారు.ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ప్రజల పక్షాన నిలబడాలే కాని ప్రజాభిప్రాయాలు తెలుసుకోకుండా ఇష్టారాజ్యంగా ఏ మున్సిపాలిటీలో లేని విధంగా అత్యధికంగా పన్నులు పెంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. పట్టణ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పెంచిన ఇంటి పన్నులను రద్దుచేసి, పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.లేనియెడల చేర్యాల పట్టణ బందుకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లు దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, మాజీ సర్పంచ్ అవుశర్ల యాదయ్య, ఎంఎస్పి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, బీఎస్పీ మండల అధ్యక్షులు బుట్టి బిక్షపతి, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షులు బద్దిపడగ నర్సింహారెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తడక లింగం, ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకుడు పుల్లని వేణు,పలు పార్టీల నాయకులు మంచాల చిరంజీవులు, కొమ్ము రవి, ఈరి భూమయ్య, రాళ్లబండి నాగరాజు, చందా శ్రీకాంత్, సుంకరి శ్రీధర్ గౌడ్, బుట్టి వసంత, ఇప్పకాయల శోభ, ఆముదాల రంజిత్ రెడ్డి, పిల్లి జాషువా, గజ్జల సురేందర్, బోయిని మల్లేశం, బండ కింది అరుణ్ కుమార్, చింతల బాబు, ముస్త్యాల శంకరయ్య, సిద్దిరాం భద్రయ్య, అయిత రవీందర్, ఇప్పకాయల వెంకటేశం, కర్రె అంజనేయులు, బింగి దుర్గయ్య, ఎగుర్ల ఎల్లయ్య వందలాది మంది ఇంటి పన్ను బాధితులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరువైన బస్సు సౌకర్యం

- నాడు మండల కేంద్రానికి గంటకో బస్సు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు విద్యార్థులు



నవతెలంగాణ-నంగునూరు

రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రయాణ సౌకర్యం కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు నడిచే బస్సులను వేరే రూట్‌లకు పంపించడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు నంగునూరు మండల కేంద్రానికి గంటకో బస్సు చొప్పున నడిచేది. ఏ రూట్‌లో రానాన్ని పైసలు నంగునూరు వైపు నడిస్తే వస్తాయంటూ ఆర్టీసీ అధికారులు ప్రతి బస్సుకు లింకు కలుపుతూ నంగునూరు వైపు ఎక్స్ ప్రెస్, ఆర్డినరీ బస్సులు నడిపించేవారు. నంగునూరు రూట్లో 50 కిలోమీటర్లు లింక్ కలుపుతూ సంగారెడ్డి, జహీరాబాద్, జేబీఎస్ తదితర ప్రాంతాలాకు నడిపించేవారు. ఇవి కాకుండా నంగునూరు మండల కేంద్రానికి గంటకో మెట్రో, షటిల్ బస్సు సౌకర్యం కూడా కల్పించారు. అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయం ఉండడంతో సిద్దిపేట నుంచి విధులకు హాజరయ్యే వారు ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాన్ని ప్రశంసిస్తూ రోజు వచ్చి పోయేవారు. ఇవి కాకుండా ధూల్మిట్ట- చేర్యాల, తరిగొప్పుల- జనగాం, ధూల్మిట- లింగాపూర్, నంగునూరు- బైరాన్ పల్లి రూట్లలో బస్సులు నడిచేవి. ఆక్యుపెన్సి రావడంతో డిపోలోనే నంగునూరు రూటుకు ప్రధాన గుర్తింపు ఉండేది. ఇవి కాకుండా ఘణపూర్-ఖాతా, ధూల్మిట్ట-లింగాపూర్ ఆర్డినరీ, ఖాతా నైట్ హాల్ట్ ఎక్స్ ప్రెస్ బస్సు సౌకర్యం ఉండేది.నాలుగు రోజుల క్రితం మంత్రి హరీశ్ రావు ప్రమేయంతో గతంలో రద్దైన ఖాతా నైట్ హాల్ట్ ఎక్స్ప్రెస్ బస్సులు పునరుద్ధరించారు. ఖాతా నైట్ హాల్ టూ ఎక్స్ప్రెస్ బస్సును ధూల్మిట మండలం వరకు పొడిగించారు. సమయానుకూలంగా లేకపోవడంతో ఉండి లేనట్టుగా మారిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ధూల్మిట-లింగాపూర్ బస్సు పునరుద్ధరణ చేసి వారం రోజుల కాకముందే షెడ్యూలు మార్చివేశారు. నాలుగు ట్రిప్పులు తీసివేసి ఉదయం, సాయంత్రం వేళలో నడుపుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కేవలం విద్యార్థుల కోసమే నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. మండల కేంద్రానికి మధ్యాహ్నం పూట బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఏ రూట్ లో రాని అన్ని పైసలు నంగునూరు రూట్లలో వచ్చేవి. నేడు సిద్దిపేట నుంచి నంగునూరుకు వెళ్లే ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చదువుల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు నెలవారీగా ప్రైవేటు వాహనాలను గంపగుత్తగా మాట్లాడుకుం టున్నారు.గతంలో రెండు ప్రైవేట్ బస్సులు నంగునూరు మీదుగా ఖాతా గ్రామం వరకు ఎనిమిది ట్రిప్పులు నడిచేవి. అవి కాకుండా ధూల్మిట్ట మండల కేంద్రానికి మరో ఆరు ట్రిప్పులు బస్సులు నడిచేవి. ఆ మోడల్ స్కూల్‌కి వెళ్లే ఉపాధ్యాయులు ఇప్పటికే సిద్దిపేట నుంచి ప్రైవేటు వాహనాలను నెలవారిగా మాట్లాడుకుంటున్నారు.ఆర్టీసీకి ప్రధానంగా ఆదా యమే ముఖ్యం. ఆదాయం లేని రూట్లో బస్సులు నడిపి ఇబ్బందులు పడే బదులు నంగునూరు రూట్ లో బస్సులు నడిపితే ఆదాయమే ఘనంగా వస్తుందని ఆర్టీసీ అధికారులే చెబుతున్నారు. కేవలం గతంలో నడిచిన బస్సు సౌక ర్యాలని కల్పిస్తే ఆర్టీసీకి ప్రధాన వనరుగా ఆదాయం సమపాలలో వస్తుందని ప్రయాణికులు కోరారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు నంగునూరు మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని మండలానికి చెందిన ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై ఆర్టీసీ ఉన్నతాధికారులను వివరణ కోరగా గతంలో నడిచిన మాట వాస్తవమేనని ఇప్పుడు ఈ రూట్లో నడిపిన కలెక్షన్ రావడం లేదని తెలిపారు.

వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు



నవతెలంగాణ-ములుగు

ఫిబ్రవరి 24 తారీకు నుంచి మార్చి 6 తారీకు వరకు కొనసాగిన కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు. గ్రామంలో మొత్తం 1200 మందికి పరీక్షలు చేయగా 155 మందికి రీడింగ్ గ్లాసులను 150 మందికి డాక్టర్ రాసిన కంటి అద్దాలను అందజేశారు 180 మందిని పై ఆసుపత్రికి రెఫర్ చేశారు. సర్పంచ్ పచ్చిమొడ్ల నాగరాణి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమ వైద్య సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య కంటిచూపుని పరిశోధించు నిపుణులు కళ్యాణి డీఈవో దైవదానం ఏఎన్ఎంలు మీనా రమాదేవి ప్రమీల ఆశాలు ముక్కెర ప్రవీణ, అనిత మంగ రేణుక, అంజలి, లలిత, భారతి, ధనలక్ష్మి, అశ్విని లలిత ఎంపిఎచ్ఏ మేల్ వెంకట రాములు , సూపర్‌వైజర్ భువనేశ్వర్, పీఎచ్‌సి డాక్టర్ దీప్తి సెక్రటరీ రాజు పాల్గొన్నారు.

నిబంధనల విరుద్ధంగా భారీగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు

- భయాందోళనలో పరిసర ప్రాంతాల ప్రజలు
- అక్రమ నిల్వలపై అధికారులు చర్యలు చేపట్టాలని వినతి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట గ్రామంలోని ఓ ఇంటిలో నిబంధనలకు విరుద్ధంగా భారీగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడంతో పరిసర ప్రాంతంలోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.ప్రజలకు గ్యాస్ సిలిండర్ల అందజేతలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్న నిబంధనలను అతిక్రమించి మధ్యవర్తి తన ఇంటి ఆవరణం వద్ద యథేచ్ఛగా నిల్వలేర్పాటు చేసి అధిక ధరలకు విక్రయించడంపై గ్రామ ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వేసవి కాలం దృష్ట్యా ఇంటిలో ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకుండా భారీగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేస్తున్న ఇంటి యాజమానిపై, సహకరిస్తున్న గ్యాస్ ఏజెన్సీ డీలర్లపై అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి గ్యాస్ సిలిండర్ల నిల్వలను కట్టడి చేయాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి



నవతెలంగాణ- దౌల్తాబాద్:

విద్యుత్ షాక్ తో రెండు గేదెల మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని హైమాద్ నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి .గ్రామానికి చెందిన గుర్రె షేక్ బాబా, పటాన్ షాభాన్‌ల గేదెలను ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం రాత్రి పశువుల పాకలో కట్టివేశారు. సోమవారం మేత వేద్దామని చూసేసరికి పశువులు కనిపించకపోవడంతో రైతులు గ్రామంలో వ్యవసాయ పొలంలో వెతకగా వరి పొలంలో కరెంట్ షాక్ గురై మృతి చెందాయి .ఒక్కొక్కటి 70 వేల విలువ ఉంటుందని రైతులు బోరుణ విలపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి రైతులు విజ్ఞప్తి చేశారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న జేఏసీ



నవతెలంగాణ-చేర్యాల

ఇంటి పన్నుల విషయం లో కొన్ని రాజకీయ పార్టీలు జేఏసీ గా ఏర్పడి ధర్నాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు చేర్యాల ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ డైరెక్టర్ అంకుగారి శ్రీధర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేర్యాల గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు ఒక శాతం ఉన్న ఇంటి పన్నును మున్సిపల్ పాలకవర్గం 0.25గా ఇంటి పన్నును చేస్తూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. కాని ఈ మధ్యకాలంలో వాల్యుయేషన్ రెండుసార్లు పెరిగిన నేపథ్యంలో భూమి విలువ పెరగడం వల్ల కొంతమేరకు ఆస్తి పన్ను పెరగడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గానికి జేఏసీ ఇచ్చిన దరఖాస్తును పరిగణలోకి తీసుకొని పాలకవర్గం సమావేశమై 0.25గా ఉన్న ఇంటి పన్నును మున్సిపల్‌లో అతి తక్కువగా ఉన్న 0.125 శాతం తగ్గిస్తూ మున్సిపల్ సంబంధిత శాఖ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. సమావేశంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కందుకూరి సిద్దిలింగం,మాజీ చైర్మన్ ఎం.కిష్టయ్య బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల అధ్యక్షుడు శివ గారి అంజయ్య, క్రిస్టియన్ మైనారిటీ నాలుగు మండలాల అధ్యక్షుడు బి.ఇన్నారెడ్డి,తాడెం కృష్ణమూర్తి,పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్,మంచాల కొండయ్య, యూత్ పట్టణ అధ్యక్షుడు యాట బిక్షపతి, పి.చందర్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-తొగుట

అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపానికి గురై రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. సోమవారం ఏఎస్ఐ రాంరెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అప్పనపల్లి ఎల్లయ్య (38) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. వెంటనే కుటుంబ సభ్యులు బయట వెతుకగా ఇంటికి కొద్ది దూరంలో పొలం వద్ద గల కానుగు చెట్టుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయినాడు. ప్రాణం ఉన్నదేమోననే అనుమానంతో వారు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు పరిశీలించి చనిపోయాడని తెలిపారు. మృతుడు ఈ మధ్య కాలంలో కొత్తగా ఇల్లు నిర్మాణం చేశాడు. ఇంటి నిర్మాణానికి, వ్యవసాయానికి అప్పులు చేశాడు. దీనికి తోడు పెళ్లీడుకు వచ్చిన కూతురు ఉంది. తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేఖ, కూతురు పెండ్లి ఎలా చేయాలనే దిగాలుతో తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి అప్పనపల్లి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య,పిల్లలు ఉన్నారు.

ఐక్యతతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

- మీతో మేము... అభివృద్ధి అడుగులో అడుగు
- మంత్రి హరీశ్‌రావు కృషితోనే సిద్దిపేట దేశ ఖ్యాతి
- మంత్రి హరీశ్‌రావు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామనికి చెందిన 6 గురు బీజేపీ వార్డు సభ్యులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ, మంత్రి హరీశ్‌రావు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని, మంత్రి హరీశ్‌రావు కృషితో సిద్దిపేట దేశ స్థాయిలో గొప్ప ఖ్యాతి వచ్చిందని, సిద్దిపేట ప్రజాప్రతినిధులు గా ప్రజలుగా మనం ఎంతో గర్వపడాలన్నారు. ఎల్లుపల్లి గ్రామం ఎంతో ఆదర్శ గ్రామమని, అదే స్ఫూర్తితో ఐక్యతతో ముందుకు వెళ్లి గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.. ఈ మేరకు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వార్డు సభ్యులు నిరటి రాజవ్వ, సందిరి మంజుల, కోమటి రెడ్డి బాలమణి , చెన్నోజు హేమలత, ఐరెని మల్లేశం, కమ్మం నరేందర్ రెడ్డి చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, నాయకులు కోమటి రెడ్డి రవి కాంత్ తదితరులు ఉన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవం.

నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని కుర్దు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులుగా అర్పిత్, ఫాతిమా స్పందన, అరవింద్ ఆషారాణి యశ్వంత్, సాయి కృష్ణ సాన్వి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునేష్, ఉపాధ్యాయురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

2006లో కిడ్నాప్ .. నేటికీ లభించని ఆచూకీ

నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన నేరెళ్ల సీతారాంలు 2005-2006 విద్యా సంవత్సరంలో హైదరాబాదులోని రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీర్ రెండో సంవత్సరం చదువుతూ వసతి గృహంలో ఉండేవాడు. అయితే 2006 ఫిబ్రవరి నెలలో ఆ హాస్టల్ నుంచి నేరెళ్ల సీతారాములు కిడ్నాప్ అయ్యాడు. ఈ విషయంలో ఉప్పల్ పోలీస్ స్టేషన్లో 229/2006 కేసు కూడా నమోదు అయింది. ఈ విషయంలో అనేక సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ.. ఇప్పటివరకు విద్యార్థి ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులు కావాలని ఆచూకీ తెలపడం లేదని కుటుంబ సభ్యులు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసుపై సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణ మళ్లీ రెండు వారాలకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సోదరుడు నేరెళ్ల శ్రీరామ్ మాట్లాడుతూ.. ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ లాంటి ఉగ్రవాద దేశాలలో అదృశ్యమైన వారి ఆచూకీ కొన్ని గంటల్లోనే లభిస్తుంటే.. కొన్నేండ్లు గడుస్తున్నా తన సోదరుడి ఆచూకీ లభ్యం కాకపోడం ఏంటని పోలీసులను ప్రశ్నించాడు. పోలీసులపై సామాన్య ప్రజలకు నమ్మకం లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.

భారత రాజ్యాంగ విలువలు కాపాడాలి



నవతెలంగాణ-హత్నూర

భారత రాజ్యాంగం ప్రతీ మానవుడికి కల్పించిన విలువలను కాపాడాలని యాక్షి కూడలి సత్యశోధన యువజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బడంపేట్ గ్రామంలో రాజ్యాంగ విలువల ఫెలోషిప్ సమావేశ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశ కార్యక్రమంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాలలోని ఎస్సీ, బీసీ, ముస్లిం వర్గాలే కాకుండా వివిధ రంగాల్లో ఉన్న లాయర్లు, రచయితలు, ఆర్టిస్టులు, ఫిలిం మేకర్ డాన్సర్లు భాగం పంచుకున్నారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన విలువలను కాపాడుకుంటూ.. సామాజిక న్యాయం కొరకు ప్రతి గ్రామాలలో పనిచేయాలని యాక్షి కూడలి సత్యశోధన యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ విలువలు ఫెలోషిప్ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందన్నారు. యాక్షి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మధుసూదన్, సంస్థ సభ్యులు డాక్టర్ సాగరి రాందాస్ పవిత్ర అణాసరన్ కూడలి మేనేజర్ వీరేశం, సత్యశోధన యువజన సంఘం సభ్యులు ప్రశాంత్ గౌస్ ఉద్దీన్ రేణుక విక్రం శివాజీ కృపా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జీవితమే రంగుల హరివిల్లు..

విశ్వాసపు ఆశావాదాలతో పదముందుకుంటున్నదే పసుపు
ప్రేమానందాల గురుతే ఎరుపు
శాంతి,స్వచ్ఛత పరిపూర్ణతే తెలుపు
ప్రశాంతత,నిజాయితీల కలగలిపే నీలం
ఆరోగ్యపు ఐశ్వర్యాల ఆకుపచ్చ
ఆశల ఆశయాల సాధనే ఊదా
పసిపాప కేరింతల నవ్వొక రంగు
తాత బోసినవ్వు మరొక రంగు,
కోటి ఆశలతో పెళ్లైన కొత్త జంట మోమొక రంగు,
పండంటి బిడ్డను ముద్దాడు పచ్చిబాలింత కళ్ళలో ఓ రంగు,
పొలం గట్టున అలసి నిద్దరోతున్న రైతన్న ఓ రంగు,
శత్రువు గుండెన బుల్లెట్లు దించిన జవాన్ ఓ రంగు.
జీవితమే రంగుల హరివిల్లు..
హెూళీ నింపాలి.. అందరి మదిలో విరిజల్లు..



- బళ్ళారి శ్రీనివాస చారి,
జి.ప.ఉ.పా.పుల్కల్
జోగిపేట, జి:సంగారెడ్డి
9441560672

ఒకే రూంలో ఉంటున్న నలుగురి మధ్య ఘర్షణ

- ఒకరి మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

బతుకుదెరువు కోసం ఒకే రాష్ట్రం నుంచి నలుగురు వలస వచ్చారు. తాపీ మేస్త్రీ కింద పనిచేస్తూ నలుగురూ ఒకే ఇంట్లో ఉంటున్నారు. అయితే ఆదివారం అర్ధరాత్రి వారి మధ్య ఘర్షణ జరగడంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దీంతో ఓ వ్యక్తి అక్కడే మృతి చెందగా.. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఈదుల నాగులపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పటాన్ చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సాకు చెందిన బీస్ దళాయి(30), నీరు దళాయి, అభి దళాయి, తుక్నా నాయక్‌లు ఒరిస్సా నుంచి బతుకు దెరువు కోసం పటాన్ చెరు ప్రాంతానికి వలస వచ్చారు. ఈదులనాగుల పల్లిలో నివాసముంటూ.. ఓ మేస్త్రీ దగ్గర పనికి వెళ్తున్నారు. అయితే ఆదివారం అర్ధరాత్రి వీరి మధ్య ఘర్షణ జరగడంతో.. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ క్రమంలో బీస్ దళాయి ఉరేసుకుని అనుమానాస్పదంగా మృతి చెందాడు. సోమవారం ఉదయం సమాచారం తెలియగానే.. బిడిఎల్ సీఐ వినాయక రెడ్డి, ఎస్సై మహేశ్వర్ రెడ్డిలతో



కలిసి డీఎస్పీ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గాయపడిన ముగ్గురిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి.. మెరుగైన చికిత్స కోసం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో అందులో ఇద్దరు అపస్మారక స్థితిలో ఉన్నట్టు సమాచారం. కాగా మృతుడు బీస్ దళాయి (30) వారం రోజుల క్రితమే జీవనాధారం కోసం ఒరిస్సా నుంచి నాగులపల్లికి వచ్చాడు. అయితే బీస్ దళాయికి ఉరిపెట్టి హత్య చేశారా, లేక వీరితో ఘర్షణ పడ్డ అనంతరం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలి



నవతెలంగాణ-సదాశివపేట

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మరియు మండల విద్యాధికారి డి. అంజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) సదాశివపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా 'సాధికారత మన కర్తవ్యం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు హాజరై మాట్లాడారు. మహిళలపై దాడులు వివక్షత ఆధునిక యుగంలో సైతం పెరిగిపోతున్నాయని వాపోయారు. ఈ దాడులు, వివక్షను ఆపడానికి ప్రభుత్వం నిరంతర ప్రక్రియ కొనసాగించాలన్నారు. పని ప్రదేశాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. శ్రామిక మహిళలకు పురుషులతో సమానమైన వేతనాలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న చైల్డ్ కేర్ లీవ్స్ స్కీం వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికులకు అందరికీ ఇవ్వాలి, విద్యా సంస్థల్లో మహిళలపై జరుగుతున్న వివక్షతను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యుటీఎఫ్ సదాశివపేట మండల ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు శంకర్, టౌన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ, మండల కార్యదర్శి ఎం. జోష్న, జిల్లా కమిటీ సభ్యులు ఏం. సుచరిత, మండల కార్యదర్శి నిరూప రాణి, నాయకులు అన్నపూర్ణ , సభ్యులు శైలజ, లక్ష్మి ,సుధా కీర్తి, రజిత, సుజాత, మంజుల, జగదాంబ, త్రివేణిపాల్గొన్నారు.

ఎర్రకుంటలో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటల అభివృద్ధికి కృషి చేస్తున్న నేపథ్యంలో.. బొల్లారం మున్సిపల్ పరిధిలో దానికి పూర్తి విరుద్ధంగా చెరువులు, కుంటలు అన్యాక్రాంతం అవుతున్నా యని.. అయినప్పటికీ అధికారులు పట్టించు కోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత, కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. కొంత మంది అవినీతి అధికా రులు ధనదాహంతో చెరువులు, కుంటలు, శిఖం భూముల కబ్జాలకు సహకరిస్తు న్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎన్‌రిచ్ ప్రాంతంలో ఉన్న ఎర్రకుంట పూర్తిగా కబ్జాకు గురైందన్నారు. కొందరు ప్రజా ప్రతినిధుల పేరు చెప్పి కబ్జాకోరుల కుంటలు, చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని చెరువులు, కుంటలు కనుమరుగై పోతున్నాయని, బొల్లారం మున్సిపల్ పరిధిలో సుమారు 23 చెరువులు, కుంటలు ఉండేవని ఇప్పుడు ఐదారు కుంటలు మాత్రమే మిగిలాయన్నారు. బొల్లారం పారిశ్రామికవాడకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్



83లోని ఎర్రకుంట (జుర్రు చెరువు) విస్తీర్ణం 38 గుంటలు ఉండేదని ఇప్పుడు ప్రస్తుతం అక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని బొల్లారం ము న్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులు ఇప్పు డు నిర్మాణం చేపడుతున్న స్థలంలో కుంటలేదని , అది పక్క నే ఉన్న పరిశమవారు కబ్జా చేసినట్టు చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి ఎర్రకుంటను కబ్జా చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రావూస్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని రావూస్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో ఎదగాలని సూచించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ముఖ్య అతిథులతో కలిసి కేక్ కట్ చేసి మహిళలు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల తరఫున ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ హారతి, మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త గొల్ల అను



రాధ, మహిళా సంఘం సభ్యులు శైలజ,ప్రవీణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మల్లన్న సాగర్ కాలువ ధ్వంసం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలంలోని అప్పనపల్లి గ్రామం నుంచి చెల్లాపూర్ మీదుగా రాజక్క పేట వరకు ఉన్న మల్లన్న సాగర్ కాల్వకు ఆదివారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా మోహినికుంట గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు జెసిబితో గండి కొట్టారు. రైతుల అవసరాల నిమిత్తం నీటిపారుదల శాఖ అధికారులు ఈ కాలువలోకి గత నెల 17న మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేశారు. ఈ కాల్వ ద్వారా మోహిని కుంట గ్రామంలోని చెరువుకు కూడా నీరు వెళ్తుంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి మోహిని కుంట గ్రామ ఉపసర్పంచ్ భర్త సత్యనారాయణ, మరికొందరు కలిసి రాజక్క పేట శివారులో మల్లన్న సాగర్ కాల్వను జెసిబితో తవ్వి నీటిని అక్రమంగా మళ్లించారు. దీనితో దుబ్బాక సబ్ డివిజన్ నీటిపారుదల శాఖ ఏఈ తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాల్వను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై మహేందర్ తెలిపారు.



చెక్ డ్యాంలో మునిగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పాపన్నపేట

ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఏడుపాయల ఆలయం వద్ద ఉన్న చెక్ డ్యాంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కొల్కూర్ గ్రామానికి చెందిన బోయిని వెంకటేష్ (26) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబీకులు, బంధువులతో కలిసి శనివారం సాయంత్రం ఏడుపాయలకు వచ్చారు. ఈ క్రమంలో ఆదివారం చెక్ డ్యాం వద్ద స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. చాలా సమయం గడుస్తున్న రాక పోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు. తిరిగి సోమవారం వెతుకుతుండగా చెక్ డ్యాంలో తేలియాడుతున్న మృత దేహం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మృత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

నేడు బాగ్దాదీ మసీదులో షబ్-ఎ-బరాత్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని బాగ్దాది మసీదులో నేడు(మంగళవారం) షబ్-ఏ-బరాత్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్టు రిజ్వాన్ ఖాద్రీ తెలిపారు. ఈ ప్రార్థనకు ప్రత్యేక ఆహ్వానితులుగా సయ్యద్ షా, అబ్దుల్ అజీజ్ ఖాద్రీ, షాహిద్ బాగ్దాదీ హాజరవుతారని.. రాత్రి 9 గంటల తర్వాత ప్రత్యేక ప్రార్థన ఉంటుందన్నారు. ప్రార్థన అనంతరం సయ్యద్ ఇబ్రహీం ఖాద్రీ సాహెబ్ (హైదరాబాద్) మరియు సున్నీ మత ప్రబోధకులు సయ్యద్ సిరాజుద్దీన్ నూరి దావత్-ఎ-ఇస్లామీ బీదర్ ప్రత్యేక ప్రసంగాలు చేస్తారన్నారు. అల్హాజ్ హజ్రత్ సయ్యద్ షా అజీజుద్దీన్ ఖాద్రీ సాహెబ్ కిబ్లా నిర్వహిస్తారన్నారు. సలాత్ తస్బీహ్ ప్రార్థన సరిగ్గా 1.00 గంటలకు నిర్వహిస్తారన్నారు. సాధారణ ముస్లిం సమాజం నిర్దిష్ట సమయానికి హాజరై ప్రయోజనాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇంద్రప్రియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కోనాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ పంచమి స్వామి ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయరాదని ప్రజలను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోట్లాది రూపాయల ఖర్చు చేసి ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వాగతించి పేద ప్రజల అంధత్వం నుంచి కాపాడాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతితులను విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి శిబిరానికి వచ్చే విధంగా ప్రజలను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు. అప్పుడే ముఖ్యమంత్రి కన్న కలలు సహకారం అవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కోన పూర్ ఉప సర్పంచ్ అందే రాజిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిటికుల స్వామి, వైద్యాధికారులు, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ..



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిదిలోని దాచారం గ్రామానికి చెందిన రెడ్డబోయిన పోచయ్య ఇటీవల తోటపల్లి ఆన్ లైన్ రిజార్వయర్ యందు చేపల వేటకు వెళ్లి ప్రమాధవశాత్తు మృతి చెందగా సోమవారం మండల ముధిరాజ్ సంఘం సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోచయ్య, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులున్నారు.

హరీశ్‌రావు ఫ్లెక్సీకి పాలాభిషేకం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామానికి అండర్ డ్రైనేజీ కి 20 లక్షలు మంజూరు. చేసినందుకు రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు చిత్రపటానికి సోమవారం ఇంద్రుప్రియల్ గ్రామ సచివాలయం ఆవరణలో పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్, మాట్లాడుతూ గత ఆదివారం గ్రామంలో సుభాష్ రెడ్డి దాత సహకారంతో ఎస్సీ కళ్యాణ మండపాన్ని ప్రారంభించినందుకు వచ్చిన మంత్రి హరీశ్‌రావుకి గ్రామ సమస్యలను తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి గ్రామ అండర్ డ్రైనేజ్ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి , వార్డు మెంబర్లు వీరామస్వామి, గుంటి రేణుకదామోదర్, పోతురాజు సుమలత రాజు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్, సంభగ యాదగిరి,పోతురాజు భాస్కర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి కాళేశ్వరం జలాలు



నవతెలంగాణ-నంగునూరు

నడి వేసవిలో బావుల్లో, బోర్లల్లో తగ్గిన నీటి ఎద్దడి వలన కాళేశ్వరం జలాలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సోసైటీ చైర్మన్ కొల రమేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ వర ప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్ట్ సిద్ధిపేట రంగానాయక సాగర్ కుడి కాలువ ద్వారా నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ నుంచి సిద్దన్నపేట వరకు గల కాలువ వెంబడి వెళ్తున్న నీటిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నడి వేసవిలో బావుల్లో, బోర్లల్లో తగ్గిన నీటి ఎద్దడి వలన కాళేశ్వరం నీటి కాలువల్లో మోటార్లు వేసుకొని పంటలకు నీటిని అందిస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. కాలువ వెంబడి సిద్దన్నపేట రైతులు సాగు చేస్తున్న ఫామాయిల్ తోటలను పర్యవేక్షించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ రేకులపల్లి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉల్లి చిన్న మల్లయ్య, చెలికాని మల్లేశం, రచ్చ సిద్ధు, బాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలంటే బాధితులు కాదు... హక్కులను సాధించే ఆదిపరాశక్తి

- హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

మహిళలంటే బాధితులు మాత్రమే కాదనీ హక్కులను సాధించే ఆదిపరాశక్తులని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ లకావత్ మానస మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం, గమనం, జీవం లేదని, స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదన్నారు.స్త్రీలు గౌరవించబడిన చోట దేవతలు కొలువై ఉంటారనన్నారు. స్త్రీని నిజజీవితంలో బలహీనురాలు గా రెండో రకం పౌరురాలుగానే చూడటం అనేక తరాలుగా కొనసాగుతూనే ఉందన్నారు. వంటింటి నుండి అంతరిక్షంలోకి అడుగుపెట్టే దశలో మహిళలు ఉన్నారని అన్నారు. చదువులోను, రాజకీయాల్లోనూ, వ్యాపారం లోనూ, క్రీడల్లోనూ , ఏ రంగంలోనైనా సరే పురుషులకు తాము ఏమాత్రం తక్కువ కాదని సత్తా చాటి చెబుతున్న నాతోటి మహిళా సోదరీమణులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందన్నారు. ఇప్పుడిప్పుడే చైతన్యవంతులు అవుతున్న మహిళలు తమ సాధికారత కోసం తమకు తామే రక్షించుకునే స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ బహదుర్, బండారి మనీలా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



రామాలయ విగ్రహ ప్రతిస్టాపనకు 1కోటి 16లక్షల లిఖిత రామ నామాలు

- భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు
- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రసిద్ధిచెందిన గజ్వేల్ నూతన రామాలయంలో రాముని విగ్రహ ప్రతిస్టాపనకుగాను శ్రీరామకోటి ధార్మిక సేవా సంస్థ వారు 1కోటి 16లక్షల లిఖిత రామ నామాలను అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా 1కోటి 16లక్షల లిఖిత రామ నామాలను దేవాలయ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రావు అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రామ నామాన్ని మనసారా నమ్మిన రామకోటి రామరాజు 1కోటి16లక్షల లిఖిత రామ నామాలను అందించడం రామ భక్తికి నిదర్శనమన్నారు. గజ్వేల్‌లోని కేసరి హనుమాన్ దేవాలయానికి, శేషసాయి మందిరంతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా 50దేవాలయాలకు పై అందించిన రామ ఘనత రామకోటి రామరాజుదే అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయి. అలాంటి నామాన్ని నేడు విశ్వ వ్యాప్తం చేస్తున్న రామకోటి రామరాజు ధన్యుడన్నాడు. రామాలయ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రావు మాట్లాడుతూ సుందరమైన రామాలయం నిర్మాణానికి కృషి చేస్తున్నన్నారు. 1కోటి16లక్షల లిఖిత రామనామాలు అందించడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం నిర్వాహకులు ఎన్సీ శ్రీను, గోలి సంతోష్, తూము శ్రీధర్,మరియు రమేష్, బలరాం,హరిచంద్రం పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కామరాతిల కళ్యాణం



నవతెలంగాణ మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో జరిగే బీరప్ప కామరాతి మహంకాళి పెద్ద పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం కురుమ కులస్తుల ఆధ్వర్యంలో ఒగ్గు పూజారుల మంత్రోచ్చారణలతో బీరప్ప కామరాతిల కళ్యాణాన్ని పట్నం వేసి లింగాలను తీసుకువచ్చి అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బీరప్ప కామరాతిల కళ్యాణానికి కురుమ కులస్తులు అత్యధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమానికి మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి హాజరై బీరప్ప కామరాతిల కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మంచి ఫలితాలు సాధించిన వారికే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది

- ఎంఈఓ బండి నరసవ్వ

నవతెలంగాణ-దౌల్తాబాద్

మంచి ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి బండి నరసవ్వ విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు . మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందని ఆమె విద్యార్థులు ప్రశంసించారు. సాంస్కృతిక, ఆటలు ,పాటలు కార్యక్రమాలను చేస్తుంటే తాను చదువుకున్న పాఠశాల గుర్తుకొస్తుందని ఆమె తెలిపారు. ఆటపాటలతో పాటు ఉజ్వల భవిష్యత్తు కొరకై మీరంతా ఇష్టపడి చదివి పాఠశాలకు మీ జన్మ ఇచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ఆమె కోరారు. పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు నిరంతరం కష్టపడి సబ్జెక్టులలో పట్టు సాధించి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. అదేవిధంగా 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహిస్తామని అందరూ బాగా కష్టపడి మంచి ఫలితాలు సాధించి మన పాఠశాల ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు వనజ, రజిని, లావణ్య, హరికృష్ణ ,వినోద ,మోహన్ పాల్గొన్నారు.



హెూలీ చిత్రం ఆవిష్కరించిన రుస్తుం



నవతెలంగాణ-సిద్ది పేట

హెూలీ పండుగను పురస్కరించుకుని సోమ వారం రుస్తుంఆర్ట్ గ్యాలరీలో "అంతరంగుల ఆనందాల హెూలీ" చిత్రాలను ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హెూలీ హెూళీలరంగా హెూళీ చెమ్మకేళిల హెూళి" "రింగు రింగు పిల్లా రూపులదండా, దండగాదురా దామరమొగ్గా" గోగులుపుచే గోగులుగాచే ఓలచ్చగుమ్మడి గోగిపువ్వుతెచ్చి రంగుచేసిపూస్తా ఓలచ్చగుమ్మడి" జనపదాలు చిన్నప్పుడు సంతోషాన్ని సంస్కృతి పునరుత్తేజం కల్గించేవన్నారు. తెలంగాణ పండుగలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఏ. ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం, గ్రెట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ప్రసాద ప్రతిష్టాపన



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ప్రసాద ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవాలయ ప్రాంగణంలో హారతి కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో జరగవలసిన కార్యక్రమాలను మరింతగా వేగవంతం చేయాలని నిర్వాకులు సూచించారు. భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్వాహకులు చర్చించుకున్నారు. గజ్వేల్ పాత తాలూకా పరుగే కాకుండా సరిహద్దు జిల్లాల నుంచి ఉమామహేశ్వర కళ్యాణానికి ప్రత్యేకంగా హాజరవుతున్నందున దేవాలయ పునర్నిర్మాణం చేపట్టడంతో చూసేందుకు వేలాది మంది రానున్నట్లు నిర్వాకులు అంచనా వేస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్ రావు, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, శ్రీనివాస్ గుప్తా, తూం శ్రీధర్, జంగం రమేష్ గౌడ్, గోలి సంతోష్ భక్తులు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన ఎండోన్‌మెంట్ అధికారులు

ఉమామహేశ్వర ఆలయ పనులు నాణ్యతగా జరుగుతున్నాయా లేదో తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ అధికారులు వలి నాయకం, ఎస్సీఈ మల్లికార్జున్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు సందర్శించారు. సోమవారం ఆలయంలో అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులు నాణ్యతతో పాటు ముందుకు సాగాలన్నారు. ఉమామహేశ్వర ప్రతిష్టాపన కార్యక్రమం ఉన్నందున పనులు తొందరగా పూర్తి చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తుందని వారు చెప్పారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ కేంద్రంలో ఉమామహేశ్వర దేవాలయం పునర్నిర్మాణం జరుపుకోవడం ఇక్కడ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. 500 ఏండ్ల చరిత్ర గల ఉమామహేశ్వర దేవాలయంకు తిరిగి పునర్నిర్మానం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోవడంతో ఇది సాధ్యమైందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ప్రకాష్, అసిస్టెంట్ కమిషనర్ కట్ట సుధాకర్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, నిర్వాకులు శ్రీధర్ రావు, తూమ్ శ్రీధర్, కొమరవెల్లి శంకరయ్య తదితరులు ఉన్నారు.



జేసీఎల్ కార్యాలయం వద్ద ధర్నాలో జిల్లా సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ- గజ్వేల్

కనీస వేతనాలు జీవోలను సవరించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు జీవోలను గెజిట్ చేయాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన మహాధర్నాలో సిద్ధిపేట జిల్లా సీఐటీయూ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ వేణగోపాల్, రాజలింగం, కుమార్ కార్మికులు పాల్గొన్నారు. ధర్నా ఆనంతరం సీఐటీయూ తరుపున అదనపు కమిషనర్‌కు వినతి పత్రం అందించారు.

నవతెలంగాణ

ప్రజావాణికి ఐదు దరఖాస్తులు



నవతెలంగాణ-సిద్దిపేట

పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి 5 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందులో పెన్షన్ 2, అండర్ గ్రౌండ్ 1, నల్లా కనెక్షన్ 2 సంబంధించిన దరఖాస్తులు వచ్చిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, ఐలయ్య మహేష్, రంజిత్, అన్వేష్ రెడ్డి, యాదగిరి సతీష్, వనిత, మాధవి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్ర పరిశీలన

రెండో విడత కంటి వెలుగు పథకంలో భాగంగా ఆరవ వార్డులోని కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పరిశీలించారు.

11,12న సిద్దిపేటలో శతావధానం



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలోని హరిహర రెసిడెన్సి సమీపంలో శ్రీ లలితా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం ఈ నెల 11,12 నిర్వహింపబడుతుందని, రెండు రోజులు శతావధాని డాక్టర్ పట్వర్ధన్‌చే శతావధానము నిర్వహించబడుతుందని దేవాలయ వ్యవస్థాపకులు , భక్తి సాధనం పత్రిక వ్యవస్థాపకులు పండరి రాధాకృష్ణ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శతవధానాన్ని తిలకించాలని కోరారు. రామంభజే శ్యామలం అధ్యక్షుడు సింగీతం నరసింహారావు, సరస్వతి రామశర్మ, బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



నవతెలంగాణ-మద్దూరు

దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి గ్రామంలో జరిగే బీరప్ప కామరాతి మహంకాళి పెద్ద పండుగ కార్యక్రమానికి హాజరై బీరప్ప కామరాతిల కళ్యాణాన్ని తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గత పాలకులు దేవాలయాలను పట్టించుకోలేదన్నారు. జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన ఎమ్మెల్యే నిధుల నుంచి బీరప్ప దేవాలయం ముందు సిసి రోడ్లు వేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ దూల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కోమటిబండ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ- గజ్వేల్

మండల కేంద్రమైన కోమటి బండ గ్రామంలో కిమ్స్ హాస్పిటల్ గజ్వేల్ వారి సౌజన్యంతో డాక్టర్. పి శివకుమార్, డాక్టర్. శ్రీలత ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరాన్ని కోమటి బండ సర్పంచ్ తూమ్ శేఖర్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 150 పైచిలుకు గ్రామ ప్రజలకు బిపి, షుగర్, గుండెకు సంబందించిన ఈసీజీ పరీక్షలు, మహిళలకు సంబంధించిన పరక్షిలు తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, వారికీ కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. హాస్పిటల్ సిబందీ శ్రీకాంత్, లింగం, రేష్మ, వినోద్, చిన్న, మమత, గ్రామస్తులు, తదితరులున్నారు

నార్లాపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో సర్పంచ్ అమరసేనారెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరోగ్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి ప్రియా, ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేందర్, మండల ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు బాల్రెడ్డి, గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, ఉప సర్పంచ్ సంజీవ్, వార్డు సభ్యులు మధు, చంద్రారెడ్డి , ప్రభాకర్, కృష్ణారెడ్డి నాగరాజు , ఏఎన్ఎం రమ్య, అంగన్వాడీ టీచర్లు అరుణ , శిరీష, విజయ, ఆశా వర్కర్లు పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులపాటు నీటి సరఫరా బంద్

మిషన్ భగీరథ స్పెషల్ అధికారి రాజయ్య

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ రైల్వే లైన్ పనుల్లో భాగంగా కుక్కునూరు పల్లి వద్ద రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నందున మూడు రోజులపాటు ఈ నెల.9,10,11 అర్ధరాత్రి వరకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ స్పెషల్ అధికారి రాజయ్య చెప్పారు.. సోమవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గంలోని పూర్తిస్థాయిలో నీటి సరఫరా బంధువుతుండగా సిద్దిపేట నియోజకవర్గంలో నంగునూరు మండలంలోని ప్రజలకు నీటి సరఫరా జరగదని ఆయన చెప్పారు. కాలేశ్వరం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన పైప్‌లైన్ వద్దనే రైల్వే ట్రాక్ పనులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాలకు ఈ నెల 9 నుంచి 11 అర్ధరాత్రి వరకు నీటి సరఫరా జరగదన్నారు. ప్రజలు సహకరించాలని ప్రస్తుతం నీటి కుళాయిలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.



గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు

.అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాభివృద్ధే లక్ష్యంగా తాము ముందుకు వెళ్తున్నట్లు .అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ తెలిపారు. గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉండి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటి పరిష్కారం కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తామన్నారు.

ఘనంగా మాజీ సర్పంచ్ కరుణాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రం లోని స్థానిక ఎల్లమ్మ ఆలయం వద్ద జగదేవపూర్ మాజీ సర్పంచ్ బీఆర్ ఎస్ నాయకుడు కొంపల్లి కరుణాకర్ జన్మదిన వేడుకలను బిఆరెస్ నాయకులు కొంపల్లి భాను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాలువతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో ఎంపీపీ బాలేశం గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి,ఏఎంసి ఛైర్మెన్ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ , మండల కో అప్షన్ ఎక్బల్, మండల బిఆరెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు,సర్పంచ్ యదవరెడ్డి, ఉప సర్పంచ్ మల్లేశం, బీఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు రాజు గౌడ్,వార్డు సభ్యులు మండల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్‌పై రాజకీయం తగునా..?

బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్



నవతెలంగాణ-అక్కన్నపేట

గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహరాజ్ జయంతిని ఫిబ్రవరి 15 తారీఖున నిర్వహించాలని సిద్దిపేట జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు మోహన్ నాయక్ సోమవారం తెలిపారు. గిరిజనుల మనోభావాలు దెబ్బతీసే విధంగా, హుస్నాబాద్ నియోజకవర్గంలో గిరిజనులు లేరన్నట్టు గుట్టుగా సంతు సేవాలాల్ జయంతిని నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ఫిబ్రవరి 15న నిర్వహించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, స్థానిక నాయకులు, అధికారులు తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం బాధాకరమని మోహన్ నాయక్ అన్నారు. ఇలా గిరిజనులను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

దుద్దెడలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కొండపాక

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకారంతో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండపాక మండల ఎంపీపీ శ్రీమతి రాగల సుగుణ, గ్రామ సర్పంచ్ మహాదేవ గౌడ్, ఎంపిటిసి బాలరాజు, నాబార్డ్ శ్రీ సెసిల్ తిమోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుగుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మహాదేవ్ మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత లేని సమాజం నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఎంపీటీసీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం బాగుపడుతుందని తెలిపారు. మగ్గం వర్క్ లో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నాబార్డ్ డీడీఎం సేసిల్ తిమోతి, ఎంపీపీ, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మరియు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె. రాజలింగం చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

డబుల్ బెడ్ రూంలు నిపేదలకు అందేలా చూడాలి



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన డబల్ బెడ్ రూమ్ పథకం కింద గజ్వేల్ పట్టణ పరిధిలో నిర్మించిన ఇళ్లను అర్హులు ఐన పేద ప్రజలకు పంపిణీ చేయాలని బీఎస్పీ నాయకులు కర్ణాకర్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్, గజ్వేల్ ఆర్ డి ఓ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో ఎటువంటి అవతవకలు లేకుండా, నిష్పక్షపాతంగా అర్హులను గుర్తించి వారికి పంపిణీ చేయాలన్నారు. గత శనివారం గజ్వేల్ పట్టణంలో 10 వ వార్డు కు చెందిన పోయిల మంజుల పేరు గతంలో రెండు సార్లు అర్హుల జాబితా ఉన్నపటికీ పేరు తొలగించారని మనస్తాపంతో ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు..ఇటువంటివి జరగకుండా నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి నిజమైన అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున కోరుతున్నమన్నారు.ఇందులో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓం ప్రకాష్, నియోజకవర్గ ఇంచార్జి కొనడనొల్ల నరేష్, నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్, ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, ప్రధాన కార్యదర్శి మొండి కరుణాకర్, కోశాధికారి జోడి ముంతలు నవీన్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ



నవ తెలంగాణ- గజ్వేల్

అన్ని పోటీ పరీక్షలకు ఫౌండేషన్ ఉచితంగా కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నామని టీ వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు తెలిపారు. సోమవారం ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని యువతీ యువకులు వినియోగించుకోవాలన్నారు. సరైన మార్గ నిర్దేశకత్వం లేక చిన్న చితక ఉద్యోగాల్లో పనులతో కెరీర్ ఫుల్ స్టాప్ పెడుతున్నారని, వీరిలో ఎంతమంది ప్రతిభావంతులు కష్టపడే చదువుకునేవారు ఉండటం విశేషం అన్నారు. ఫౌండేషన్‌లో శిక్షణ పొంది ఉద్యోగం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, గజ్వేల్ లయన్స్ క్లబ్ అఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతిన్ , ఉపాధ్యాయుడు మల్లికార్జున్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు వితరణ



నవతెలంగాణ వర్గల్

బీజేపీ రాష్ట్ర నాయకుడు పూదరి నందన్ గౌడ్ జన్మదినాన్ని వర్గల్ మండల బీజేబీ నాయకులు, అభిమానులు ఘనగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా వారి అభిమానులు కొండపాక లోని ఆనందనిలయం వృద్ధశ్రమంలో వృద్ధులకు పండ్లను వితరణ చేశారు.

షేర్ పల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ- దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ షేర్ పల్లి ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఉన్నతమైన స్థానాన్ని నిజజీవితంలో అలంకరించాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రకాశం విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డీఈవోగా ఎండి అనాస్ ,ఎంఈఓ శ్రీవిద్య ప్రధానోపాధ్యాయులుగా కార్తీక్ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల కృష్ణ స్వామి రాజయ్య మంజుల వసంతలక్ష్మి కవితలు రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు. అదే మాదిరిగా షేర్ పల్లి పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా సాయి చరణ్, జిల్లా విద్యాధికారిగా హరినాథ్, విద్యాధికారిగా సుఫియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణు వర్ధన్ రెడ్డి,ఉపాధ్యాయులు రవి,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.